# ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య**



*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :* జిల్లాలో నవంబరు 30న నిర్వహించబోయే ఎన్నికలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో ఎన్నికల నోడల్ అధికారులు,

2లో..


వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 28, అక్టోబర్ 2023 | 16 పేజీలు


# రైతుబంధు, దళిత బంధులకు ప్రాణం పోసిందే కేసిఆర్

**లక్ష ఓట్ల మెజార్టీతో ఆరూరి గెలుపు ఖాయం : సీఎం కేసిఆర్**

- సంక్షేమ పథకాలు చూసి ఆశీర్వదించండి
- హేళన చేసిన చోటే రాష్ట్రాన్ని సాధించాం : కేసిఆర్
- మీ ధైర్యంతోనే అభివృద్ధి చేశా.... ఆరూరి రమేష్



*ప్రభాతవార్తప్రతినిధి- వరంగల్:* తెలంగాణరాష్ట్ర సాధన కోసం 24 ఏళ్ల క్రితం ఉద్యమాన్ని ప్రారంభించాము. చాలాల అవమానాలు పడ్డాను. తెలంగాణను సాధించాము. చావునోట్లో తలపెట్టాను. తెలంగాణ వచ్చుడో... కేసిఆర్ సచ్చుడో అని పోరాటం చేస్తే దాని ఫలమే నేటి తెలంగాణ అని ముఖ్యమంత్రి కేసిఆర్ అన్నారు. శుక్రవారం వర్ధన్నపేట నియోజకవర్గం బట్టుపల్లిలో జరిగిన ప్రజా ఆశీర్వద సభలో భారీగా తరలివచ్చిన జనాన్ని ఉద్దేశించి ముఖ్యమంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలను ఉద్దేశించి సంక్షేమ ఫలాలపై మాట్లాడారు. లక్ష ఓట్ల మెజార్టీతో ఆరూరి రమేష్ గెలుపు ఖాయం అనడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. తెలంగాణ ఏర్పాటు కోసం చేసిన పోరాటం నుంచి రాష్ట్రాన్ని ఏవిధంగా అభివృద్ధి చేశాడో ప్రజలకు వివరించారు. సమస్యలను అదిగమిస్తూ ముందుకు సాగామని చెప్పారు. పేదల సంక్షేమం కోసం కృషి చేశామన్నారు. ప్రతి ఒక్కరికి న్యాయం చేశామన్నారు. రైతు రాజ్యాన్ని సాధించామని వివరించారు. తెలంగాణలో...







2లో..

వివరాలు 2లో..

# కొడకండ్ల మండలంలో పోలింగ్ కేంద్రాలు... తనిఖీ

16వ పేజీలో...



**కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య**

*జనగామ, అక్టోబరు 27 ప్రభాతవార్త :* జనగామ జిల్లా కొడకండ్ల మండలంలోని రామవరం గ్రామ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఉన్న పోలింగ్ కేంద్రాలను శుక్రవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య తనిఖీ చేశారు. ఈసందర్భంగా జడ్పీ

16లో..

# ఎన్నికల ప్రక్రియపై రాజకీయ పక్షాలకు అవగాహన అవసరం



- రిటర్నింగ్ అధికారి, బల్దియా కమిషనర్ షేక్ రిజ్వానా బాషా
- వివిధ రాజకీయ పక్షాలతో ఎన్నికల నిర్వహణ, ప్రక్రియపై సమావేశం

*వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 26, ప్రభాతవార్త* ఎన్నికల ప్రక్రియపై రాజకీయ పక్షాలకు అవగాహన అవసరం అని వరంగల్ (తూర్పు) 106 నియోజకవర్గానికి చెందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల ప్రక్రియ, నామినేషన్ విధానం, సువిధ ఆప్ ద్వారా ఫిర్యాదు చేసే విధానం, ఎన్నికల సరళిపై అవగాహన కోసం ఏర్పాటుచేసిన సమావేశానికి ఆర్ఓ హాజరై తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసిపి)పై రాజకీయ..

# రైతుబంధు, దళిత బంధులను పుట్టించిందే కేసిఆర్

## మొదటి పేజీ తరువాయి


లక్ష ఓట్ల మెజార్టీతో ఆరూరి రమేష్ గెలుపు ఖాయం అనడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. తెలంగాణ ఏర్పాటు కోసం చేసిన పోరాటం నుంచి రాష్ట్రాన్ని ఏవిధంగా అభివృద్ధి చేశాడో ప్రజలకు వివరించారు. సమస్యలను అదిగమిస్తూ ముందుకు సాగామని చెప్పారు. పేదల సంక్షేమం కోసం కృషి చేశామన్నారు. ప్రతి



ఒక్కరికి న్యాయం చేశామన్నారు. రైతు రాజ్యాన్ని సాధించామని వివరించారు. తెలంగాణలో అధికారం కోసం తాపత్రాయ పడుతున్నారని కాంగ్రెస్‌ను విమర్శించారు. వర్ధన్నపేట అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని గుర్తు చేశారు. చెట్లు మొలిచిన కాలువల్లో నీటిని పారిస్తూ ప్రతి ఎకరానికి సాగునీరు అందిస్తున్నామని రైతులకు వివరించారు. ఆరూరి రమేష్ గెలుపు ఖాయ



మన్నారు. రూ.160 కోట్ల నిధులతో వర్ధన్నపేట మున్సిపాలిటిని అభివృద్ధి చేశార న్నారు. రింగ్ రోడ్డుపై ప్రతిపక్షాలు చేస్తున్న కుట్రలను నమ్మవద్దని ప్రజలకు చెప్పారు. రింగ్ రోడ్డుపై భూములకు ఎలాంటి పూలింగ్ లేదన్నారు. ఎవరి భూమికి నష్టం జరిగింద న్నారు. వ్యవసాయాన్ని పండుగ చేశామని గుర్తు చేశారు. రైతుబంధు, దుబారా అనే కాంగ్రెస్ నాయకులకు బుద్ధి చెప్పాల న్నారు. విద్యుత్‌పై విమర్శలు చేసిన రేవంత్‌రెడ్డికి ఒటుతో సమాదానం చెప్పాలని కోరారు. రైతుబంధు అనే పదానికి పుట్టించిందే కేసిఆర్ అన్నారు. అనేక సంక్షేమ పథకాలు పేదలకు అందిస్తున్నాము. మరోసారి ఆశీర్వదిస్తే వాటిని రెట్టింపు చేస్తూ ముందుకు సాగుదా మన్నారు.




**సంక్షేమ పథకాలే ఎజెండాగా....**

పేదలకు రేషన్ కార్డు ద్వారా సన్నబియ్యం అందిస్తామన్నారు. 93లక్షల కుటుంబాలకు బీమా సదుపాయాలు కల్పిస్తున్నామని హామి ఇచ్చారు. మిషన్ కాకతీయ చెక్‌డ్యామ్‌ల నిర్మాణం సకాలంలో ఎరువుల పంపిణి ధాన్యం కొనుగోలు, ధరణిపోర్టల్ వంటివి ఏర్పాటు చేసి రైతులకు వెన్నుదన్నుగా ఉన్నామని పేర్కొ న్నారు. కాంగ్రెస్ పార్టీ చెప్పే మాటలతో మోసవ వద్దన్నారు. స్వామి నాథన్, యూఎన్‌వో రైతుబందును ప్రశం సించి దన్నారు. అన్ని రంగాలకు 24గంటల విద్యుత్ అందిస్తున్న రాష్ట్రం మనదే అన్నారు. వాస్తవాలను గ్రహించి ఓటు వేయాలన్నారు. వెయ్యి గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేశామని గుర్తు చేశారు.



జిల్లాకో మెడికల్ కాజేజి ఏర్పాటు చేశామన్నారు రైతుల భూ సమస్యలు తీరుస్తామన్నారు. పారిశ్రామికంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకున్నామన్నారు.

**మీ ధైర్యంతోనే అభివృద్ధి చేశా.... ఆరూరి రమేష్..**

మీ ధైర్యంతోనే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానని వర్ధన్నపేట అభ్యర్థి ఆరూరి రమేష్ అన్నారు. ప్రతి గ్రామానికి సంక్షేమ ఫలాలు అందించానన్నారు. సంక్షేమ పథకాలను ప్రతి గడపకు అందించాం. ఆకేరువాగుపై వంతెన నిర్మాణం చేపట్టాం. వంద పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేశాం. యువతకు ఉపాధి కల్పన కోసం స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రిని కోరారు. మీ కోసం పనిచేసే నన్ను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ఈ సమావేశంలో మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతిరాథోడ్, ఎంపి పసునూరి దయాకర్, చిఫ్‌విప్ వినయ్‌భాస్కర్



మండల చైర్మన్ బండ ప్రకాష్, తూర్పు ఎమ్మెల్యే నరేందర్, మున్సిపల్ కార్పొరేషన్ చైర్ పర్సన్ సుధారాణి, టిసిసిబి చైర్మన్ రవీందర్‌రావు, ఆరూరి విశాల్, నాగుర్ల వెంకటేశ్వర్లు, మర్రి యాదవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

## మొదటి పేజీ తరువాయి :

నోడల్ అధి కారులు, రిటర్నింగ్ అధికారులు, రిస్క్ మేనేజ్మెంట్ టీం సభ్యులతో అసెంబ్లీ ఎన్నికలు–2023, నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలపై అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌తో కలిసి జిల్లాఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో నవంబరు 30న నిర్వహించబోయే ఎన్నికలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. పోలింగ్ ఒకరోజు ముందు ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాలలో సామాగ్రి సిద్ధంగా ఉంచుకోవాలని, ఎన్నికల సిబ్బందికి కావాల్సిన అన్ని వసతులు సమకూర్చాలని రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. ఈ విషయంలో సిబ్బందిని తరలించడానికి బస్సులు సిద్ధంగా ఉంచుకోవాలని, రూట్ల వారిగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. ఎన్నికలు నిర్వ హించబోయే రోజు పోలింగ్ బూత్‌లో సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ఓటుహక్కు



వినియోగించుకునేందుకు ఎపిక్ కార్డుతోపాటు 12రకాల గుర్తింపు పొందిన కార్డుల గురించి ప్రజలకు తెలిసే విధంగా ప్రచారం చేయా లన్నారు. బ్లైండ్ వారికి, 80సంవత్సరాలు నిండిన వారు, పోస్టల్ బ్యాలెట్ వారికి ఓటు హక్కు వినియోగించుకునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. 17ఏ, రిజిష్టర్ ఆఫ్‌ఓటరు వివరాలు నమోదు చేయాలని, పోలింగ్ కేంద్రంలో 19నిముషాల ముందు ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం మాక్‌పోల్ నిర్వహించాలని, పోలింగ్‌కు ముందురోజు రాత్రి పోలింగ్ కేంద్రంలో సిబ్బంది నిద్రించుటకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలని, వారికి రాత్రి భోజనం, ఉదయం బ్రేక్‌ఫాస్ట్ మధ్యాహ్నం లంచ్ రవాణా సదు పాయం తదితర సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా అధికారులను రిస్క్ మేనేజ్మెంట్ టీంగా ఏర్పాటు చేసి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలింగ్ జరిగేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఎన్నికల సమాగ్రి పంపిణీ కేంద్రం, విచారణ కేంద్రంలలో సిబ్బందిని నియమించి భద్రత చర్యలు తీసుకోవాలని కోరారు. పోలింగ్ డే రోజు ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు సమాచారం నివేదికలు సమర్పించాలని అన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రతీ పనిని జాగ్రత్తగా, పకడ్బందీగా నిర్వహించాలని, ఎలాంటి జాప్యం లేకుండా వెంట వెంటనే నివేదికలు, చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ ఎన్నికల అధికారిని సుహాసిని, రిటర్నింగ్ అధికారులు మురళీకృష్ణ, రామ్మూర్తి, ఎన్నికల నోడల్ ఆఫీసర్స్ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలోనే గిరిజనుల అభివృద్ధి

### తండాలను జిపిలుగా మార్చినాం

### పోడు భూములకు పట్టాలిచ్చి రైతు బంధు వర్తింపజేసినాం

### జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలోనే గిరిజనుల అభివృద్ధి చెందాయని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ అన్నారు.జగిత్యాల నియోజకవర్గ గిరిజన ఆత్మీయ సమ్మేళనాన్ని జిల్లా కేంద్రంలోని బూసి లక్ష్మినారాయణ గార్డెన్‌లో శుక్రవారం నిర్వహించారు.ఈ సమ్మేళనానికి స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్.రమణ,ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ రాజేశంగౌడ్‌లు హాజరయ్యారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ మాట్లాడుతూ విద్యతోనే వికాసం అనే సూక్తికి అనుగుణంగా గిరిజనులకు నాణ్యమైన విద్యనందించాలనే లక్ష్యంతో సిఎం కెసిఆర్ రాష్ట్రవ్యాప్తంగా గిరిజన గురుకులాలను స్థాపించారన్నారు.60 ఏండ్ల సమైఖ్య పాలనలో రాష్ట్రంలో ఎస్టీలకు 91 పాఠశాలలు మాత్రమే ఉండగా తెలంగాణ వచ్చిన తర్వాత సిఎం కెసిఆర్ 70 గిరిజన పాఠశాలలు ఏర్పాటు చేశారని అన్నారు.ఈ సందర్బంగా ఎమ్మెల్సీ ఎల్.రమణ మాట్లాడుతూ గిరిజన తండాలకు తాగునీటి వసతి లేక గిరిజన మహిళలు కిలోమీటర్ల కొద్ది బిందెలతో నీళ్ల తెచ్చుకునే వారిని కానీ సిఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన మిషన్



భగీరథ పథకం ద్వారా గిరిజిన గ్రామాలు,తండాల్లో తాగునీటి కష్టాలు తప్పాయన్నారు.పోడు భూములు ఉన్న గ్రామాల్లో సర్పంచ్‌లు తీర్మాణాలు చేసి తనకు నివేదిస్తే రానున్న కాలంలో సమస్యను పరిష్కరిస్తామన్నారు.త్వరలోనే కెసిఆర్ గిరిజన బంధు ప్రవేశపెడుతారని అన్నారు.ఈ సమావేశంలో ఫైనాన్స్ కమీషన్ మాజీ చైర్మన్ రాజేశంగౌడ్, రాయికల్ ఎంపిపి లావణ్య, సంధ్యారాణిసురేంధర్‌నాయక్,జెడ్పిటిసి సభ్యురాలు జాదవ్ అశ్విని,సారంగాపూర్ జెడ్పిటిసి సభ్యుడు మనోహర్‌రెడ్డి, ఎంపిటిసిలు భూక్య లావణ్య,పెండెం కవిత,సర్పంచులు భూక్య యమునరవి,భూక్య అరుణ,బోడ స్వప్నసాగర్,ప్రభాకర్,చిక్రం మారుతి, విజయ్,బీర్షాష్,ఉప సర్పంచులు మాలోత్ గంగాధర్,ధరలవత్ ప్రభాకర్,ఎఎంసి డైరెక్టర్ సుభవత్ రాజన్న,రమణ,తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

### సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల నియెజకవర్గ ఎన్నికల ఇంచార్జీ ఎమ్మెల్సీ జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జగిత్యాల నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించిన ఎమ్మెల్సీ ఎల్.రమణ,ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.మాజీ మంత్రి రాజేశంగౌడ్.ఈ సందర్బంగా మాట్లాడుతూ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు నిరంతరం శ్రమించి ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి మరింతగా తీసుకుపోవాలని ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని,ఇక ప్రణాళిక ప్రకారం ప్రచారం నిర్వహించి,కొత్తపాత తేడా లేకుండా అందరూ ఒక కుటుంబంలా పని చేయాలని ముఖ్య నాయకులకు దిశానిర్దేశం చేశారు.

# పర్యాటక ప్రాంతంలో పడేసిన చెత్త

**-వాష్‌రూమ్స్ వ్యర్థాలు నీటిలోకి**

**-దుర్గంధంతో లక్నవరం చెరువు**



**గోవిందరావుపేట ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో కాకతీయులు నిర్మించిన ఎంతో పేరుగాంచిన పర్యాటక కేంద్రాలలో ఒకటైన గోవిందరావుపేట మండలంలోని లక్నవరం చెరువు ఎంతో పర్యాటకంగా ప్రసిద్ధి గాంచింది. ఈ లక్నవరం చెరువు పర్యాటకంగా చెరువు అభివృద్ధి చెందినప్పటి నుండి తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నలుమూలల నుండి ఎంతో మంది పర్యాటకులు తమ కుటుంబాలతో వచ్చేసి ఆహ్లాదకరమైన వాతావరణంలో, స్వచ్ఛమైన పకృతిలో సేద తీరి మానసిక ప్రశాంతతో కోసం వస్తూ ఉంటారు. గుట్టల మధ్యలో చిన్న చిన్న ద్వీపాల లాగా నిండుకుండలా ఉండి ప్రకృతి ఒడిలో ఒక మణిహారంగా కనబడుతూ, పర్యాటకులను కనువిందు చేసే ఈ లక్నవరం చెరువు ఇప్పుడు కలుషితంతో కాలుష్యంతో, దుర్గంధంతో నిండి ఉండి, వచ్చిన పర్యాటకులను పరీక్షిస్తుంది. పర్యాటకుల కోసం ఏర్పరిచిన టాయిలెట్స్ వాష్రూమ్స్ నుండి వచ్చిన వ్యర్థాలను ఒక ట్యాంకులోకి మళ్లించాలి. కానీ టాయిలెట్స్ వాష్రూమ్స్ ద్వారా వచ్చిన వ్యర్థాలను పైపుల ద్వారా నేరుగా చెరువు నీటిలోకి మళ్లిస్తున్నారు. ఇలా నీటిలోకి పంపించిన వ్యర్థాల వలన నీరు కలుషితమై దుర్గంధమైన వాసన వస్తుంది. టూరిజం శాఖ ద్వారా ఆన్లైన్లో కాటేజీలను బుక్ చేసుకొని వచ్చే పర్యాటకులు ఆ ఒక్క రోజు కోసం ఎవరికి చెప్పుకోవాలో తెలియక బాధపడుతూ తిరుగు ప్రయాణం అవుతున్నారు. లక్నవరం చెరువు నీటిని రైతులు వ్యవసాయానికి మూగజీవాలకు ఇతరత్ర అవసరాలకు ఉపయోగించడం వల్ల అనారోగ్యాల భారీన పడే అవకాశం ఉందని చుట్టుపక్కల నివసిస్తున్న గ్రామ ప్రజలు అంటున్నారు. అంతేకాకుండా పర్యాటకుల వెంట తీసుకొచ్చిన వ్యర్థాలను మిగులుడు పదార్థాలను వాటిని సాఫ్ చేసిన తర్వాత తీసుకెళ్లి గ్రామపంచాయితీ సిబ్బందికి అప్పగించాలి అని ఉన్న అలాచేకుండా మేనేజ్మెంట్, నేరుగా బోటింగ్ ద్వారా గుట్టలోకి తీసుకెళ్లి ఆ వ్యర్థాలను నిప్పు అంటించడం వలన వాతావరణం కలుషితం అవుతుంది. లక్నవరం పర్యాటక కేంద్రం మీద పర్యాటకుల వలన వచ్చే నిధులను పర్యావరణం లోప జరగకుండా అధికారులు తగు జాగ్రత్తలు తీసుకొరని ఈ పర్యాటక కేంద్రమైన లక్నవరం చెరువు పర్యావరణ లోపంతో ఉంచకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలంగాణ టూరిజం శాఖ అధికారులను కోరుకుంటున్నారు.

## పసరలో కేంద్ర సాయుధ బలగాలతో కవాతు



**గోవిందరావుపేట ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో, శాంతి భద్రతల పరిరక్షణ కొరకు కేటాయించిన కేంద్ర సాయుధ బలగాలు పసరకు చేరుకోగా వారితో స్థానిక పోలీస్ అధికారులు శుక్రవారం పసర 163వ జాతీయ రహదారి పై ఫ్లగ్ మార్చ్ కవాతు నిర్వహించారు. స్థానిక సిఐ శంకర్ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ నుండి చేపట్టిన ఈ కవాతును పసర చౌరస్తాలో కొనసాగించి, అనంతరం పసర నాగారం గ్రామాలకు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ములుగు డిఎస్పి రవీందర్ మాట్లాడుతూ..రాబోయే ఎన్నికలలో ఎలాంటి భయభ్రాంతులకు గురి కాకుండా ప్రశాంతంగా తమ ఓటు హక్కు వినియోగించుకునే ధైర్యాన్ని ప్రజలలో కలిగించే లక్ష్యంతో కేంద్రసాయిదా బలగాలతో ఈ కవాతులు నిర్వహించడం జరుగుతు ందన్నారు. ఎన్నికల సందర్భంగా ఎవరు ఎలాంటి అవకతవలకు, పాల్పడిన వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని వెంటనే దాడులు నిర్వహించి పట్టుకుంటామన్నారు. ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఈ కవాతులో పస్రా ఎస్సై ఎస్కె మస్తాన్, తాడ్వాయి ఎస్సై ఓంకార్, సివిల్, సిఆర్పిఎఫ్ బలగాలు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**నల్లబెల్లి, అక్టోబర్ 26, ప్రభాతవార్త**

జనావాసాల మధ్య బురద గుంటలు లేకుండా చేయడంతో పాటు పిచ్చి మొక్కలను తొలగించి దోమల నివారణ చర్యలు చేపట్టి సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తంగా ఉంచాలని డిపీవో కల్పన పేర్కొన్నారు. మండలంలోని నారక్కపేట గ్రామంలో పల్లె ప్రగతి పనులను ఆమె శుక్రవారం పరిశీలించారు. జరిగిన పనులపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్మశాన వాటిక డంపింగ్ యార్డు నర్సరీల పెంపకం పల్లె ప్రకృతి వనాలను పరిశీలించి వాటి నిర్వాహణ సక్రమంగా జరిగే విధంగా చూడాలని ఆమె ఆదేశించారు. పాఠశాలలు అంగన్వాడి కేంద్రాలు, ఆరోగ్య ఉపకేంద్ర ప్రాంతాలలో పారిశుధ్య పనులను క్రమం తప్పకుండా జరిగేలా చూడాలని ఆమె పేర్కొన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా నిత్యం ఫాగింగ్, బ్లీచింగ్ పిచికారి చేస్తూ ప్రజా ఆరోగ్యాన్ని కాపాడాలన్నారు. వీరి వెంట మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్, కార్యదర్శి రహీమ్ తదితరులు ఉన్నారు.

# బిఆర్ఎస్ ఎస్సీ సెల్ నిరసన



**దుగ్గొండి, అక్టోబర్ 27, ప్రభాతవార్త**

కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎన్నికల కమిషన్కు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ మండల ఎస్సీ సెల్ కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా భారత రాష్ట్ర సమితి ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ గొర్కటి రాజ్కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న టువంటి విధానాలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపడుతున్నామన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ కార్గే ఎన్నికల కమిషన్కు ఫిర్యాదు చేయడం సంక్షేమ పథకాలు ఆపమని చెప్పడం అనేది బాధాకరమన్నారు. రైతుబంధు, దళితబంధు, పథకాలను నిలిపేయాలనడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మంద శ్రీనివాస్, నాయకులు మంద అనిల్, జన్ను ప్రవీన్, గణేష్, అంకెల్ల రవి, బొటికె సుధాకర్, పర్లపల్లి బాబు, పులి బిక్షపతి, శోభన్‌బాబు, కోటి రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



**నర్సంపేట, అక్టోబర్ 27, ప్రభాతవార్త**

మృతుడి కుటుంబానికి మెపా నాయకులు ఆర్థిక సహాయన్ని అందజేశారు. శుక్రవారం ముది రాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో నర్సంపేట మండలం ముగ్ధుంపురంలో ఇటీవల అకాల మరణం చెందిన పెండ్యాల అనిల్ ముదిరాజ్ కుటుంబానికి 25 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజే శారు. ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర అధ్యక్షులు కొత్తగట్టు శ్రీనివాస్ ముదిరాజ్, నర్సంపేట ఎమ్మెల్యే అభ్యర్థి గుండాల మదన్‌కుమార్ ముదిరాజ్, మెపా వ్యవస్థాపక సభ్యులు రేగుల మొగిలి ముదిరాజ్, పెండెం మధుసూదన్ ముదిరాజ్, బయ్యా అశోక్ ముదిరాజ్, రాష్ట్ర కార్యదర్శి బైరబోయిన ఐలేష్ ముదిరాజ్, జిల్లా మాజీ అధ్యక్షులు బుసాని స్వామి ముదిరాజ్, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు కీసరి సాంబరాజు ముదిరాజ్, పిట్టల రాజు ముదిరాజ్, మీడియా ఇంచార్జ్ ముత్యం రాజు ముదిరాజ్, పిట్టల కుమారస్వామి ముదిరాజ్, దొంతరబోయిన నరేష్ ముదిరాజ్, ప్రవీణ్ ముదిరాజ్, సర్పంచ్ పెండ్యాల ప్రభాకర్ ముదిరాజ్, పెండ్యాల సదానందం, పెండ్యాల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు



**నర్సంపేట, అక్టోబర్ 27, ప్రభాతవార్త**

బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవరెడ్డి సమక్షంలో చేరినారు. శుక్రవారం నర్సంపేట మండలం మాధన్నపేట గ్రామం నుండి 19 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీకి రాజీ నామా చేసి దొంతి మాధవరెడ్డి సమక్షంలో మండల పార్టీ అధ్యక్షుడు బానోతు లక్ష్మణ్‌నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా వారికి దొంతి మాధవరెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వాని ంచారు. పార్టీలో పులిచేరు పెద్ద సాంబయ్య, చిన్న సాంబయ్య, రజిత, శారద, స్వామి, సాంబలక్ష్మి, చిన్న ఎల్లయ్య, నరేంద్ర, సమ్మెల్లయ్య, సమ్మక్క, సమ్మక్క, సాయిలు, లక్ష్మి, సారమ్మ, సరిత, సరిత, శ్రీనివాస్, రమేష్, భూమా చేరినారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్చార్జిలు రమణా రెడ్డి, నిరంజన్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు దండు రవి, శ్యామ్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు సతీష్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు శోభ నాయక్, వీరేంద్ర స్వామి, శోభ నరసయ్య, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**దుగ్గొండి, అక్టోబర్ 27, ప్రభాతవార్త**

మండలంలోని చాపలబండ గ్రామానికి చెందిన యాదగిరి రాజ్‌కుమార్ ఇటీవల విద్యుత్‌షాక్‌తో మృతిచెందారు. మృతుడి కుటుంబాన్ని నాయిబ్రాహ్మణ సేవా సంఘం శుక్రవారం పరామర్శించి ఓదార్చారు. మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా దుగ్గొండి మండలశాఖ అధ్యక్షుడు యాదగిరి సుధాకర్, ఉమ్మడి జిల్లా వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఎడ్లమురళి మాట్లాడుతూ మృతుడి కుటుంబానికి పదిలక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలన్నారు. మృతుడి కుటుం బమైన రాజ్‌కుమార్‌ను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తంగెళ్లపెల్లి రాజయ్య, యాదగిరి శ్యామ్, కుమార్, శ్రీరాముల సంపత్, యాదగిరి, రాములు, పుట్టపాక రాజేందర్, యాదగిరి మధు, పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చేయాలి

**దుగ్గొండి, అక్టోబర్ 27, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చేయాలని నియోజకవర్గ బిఆర్ఎస్ యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్ అన్నారు. మండలంలోని తొగర్రాయి పీజీతండా గ్రామంలో శుక్రవారం యూత్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ గ్రామాన బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేసేవిధంగా నిరంతరం ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. నర్సంపేట నియోజకవర్గ ప్రజలు మరోసారి పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదరించి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తిరుపతిరెడ్డి, ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, సర్పంచ్ మంగమ్మ, ఉపసర్పంచ్ తుమ్మలపల్లి మహేందర్, శ్రీనివాస్, బూసాని రమేష్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.



# కేంబ్రిడ్జ్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

**కాటారం, అక్టోబర్27, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని కేంబ్రిడ్జ్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని యుఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బోనాల సునిల్ చారి మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాల యాజమాన్యం విద్యాశాఖ నిభందనలకు విరుద్ధంగా నిర్వహించటం జరుగుతుందని, అయినప్పటికి విద్యాశాఖ అధికారులు ప్రేక్షక పాత్ర



పోషిస్తున్నారని ఆరోపించారు. జీవో నెంబర్ ప్రకారం కనీస సౌకర్యాలైన మరుగుదొడ్లు, అధిక ఫీజులను విద్యార్థుల తల్లిదండ్రుల నుండి వసూలు చేస్తూన్నారని విమర్శించారు. ఆమోదం లేకుండా పదవ తరగతి వరకు పాఠశాలను నడుపుతున్నారని, ఫిట్‌లెస్ లేని బస్‌లను నడుపుతున్నారని, పాఠశాల యాజమాన్యం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నందున చర్యలు తీసుకోవాలని కోరారు.

## మృత కుటుంబానికి పరామర్శ



**కాటారం, అక్టోబర్27, ప్రభాతవార్త**

కాటారం మండలం దన్వాడ గ్రామానికి చెందిన పుట్ట లింగయ్య ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను శుక్రవారం మంథని ఎంఎల్ఎ దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పరామర్శించారు. లింగయ్య కుటుంబంకు ప్రగాడ సానుభూతిని పలికి సంతాపం ప్రకటించారు.

## అదనపు బస్సులు లేక ప్రయాణికులు అవస్థలు..!

**-బీరెల్లి రంగాపురంకు 9 గంటల బస్సులు వేయాలి**

**-హన్మకొండ నుండి బయలుదేరే బస్సు తాడ్వాయి చేరే విధంగా చర్యలు చేపట్టాలి**

**-ఉద్యోగులు, విద్యార్థులు, మహిళలు రెండు సంవత్సరాలుగా ఎన్నో ఇబ్బందులు**

**-ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యమే కారణమని ఆరోపణలు**

**మేడారం, ప్రభాతవార్త :**

మారుమూల గ్రామాల నుండి మండల కేంద్రానికి చేరుకున్న ప్రయాణికులకు ఉదయం 9 గంటలకు బస్సు సౌకర్యం లేకపోవడంతో మధ్యాహ్నం 12 గంటల వరకు బస్టాండ్‌లోనే వేచి ఉండాల్సి వస్తుంది. పండుగలకు, పబ్బాలకు వరంగల్, హైద్రాబాద్ నగరాల నుండి పుట్టింటికి వెళ్ళేందుకు తాడ్వాయి బస్టాండ్‌కు చేరుకునే ప్రయాణికులకు 9 గంటల వరకు బస్సు సౌకర్యం లేకపోవడంతో ఎండలో ఇబ్బందులు పడుతున్నారు. హన్మకొండ 2 డిపో నుండి ఉదయం 6 గంటలకు బస్సు ఉండేది. తాడ్వాయికు 9 గంటలకు చేరుకునేది. ఈ బస్సు సౌకర్యం ప్రయాణికులకు, ఉపాధ్యాయులకు మహిళలకు ఎంతో సౌకర్యంగా ఉండేది. బీరెల్లి రంగాపురం నుండి తిరుగు ప్రయాణంలో 11 గంటలకు తాడ్వాయి చేరుకునేది. పస్ర నుండి బీరెల్లి రంగాపురం వరకు రెండు దఫాలుగా సెటిల్ సర్వీసులు నడిచేది. అలాంటి బస్సు సర్వీసును ఆర్టీసీ అధికారులు తొలగించారు. 5 సంవత్స రాల కాలంలో మధ్యాహ్నం బస్సు లేకపోవడంతో మారుమూల గ్రామాల నుండి మండల కేంద్రానికి వచ్చే ప్రయాణికులు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. బస్సు లేకపోగా ప్రైవేటు వాహనాలలో ఛార్జీలు అధికం అయినప్పటికి ప్రయాణిస్తున్నారు. ఆర్టీసీ అధికారులు ఇప్పటికైనా ప్రత్యేక చొరవ తీసుకుని నిర్లక్ష్యాన్ని వీడి 9 గంటల బస్సు సర్వీసును పునఃరుద్దరించాలని కోరుతున్నారు. మధ్యాహ్నం 11 గంటలకు బస్సు సర్వీసును వేయడం వలన ఉదయం 2,3 గంటల దాకా బస్టాండ్‌లో ప్రయాణికులు ఎదురుచూడాల్సి వస్తుందని అంటున్నారు.



## మృత కుటుంబానికి పరామర్శ

**కాటారం, అక్టోబర్27, ప్రభాతవార్త**

కాటారం మండలం దన్వాడ గ్రామానికి చెందిన పుట్ట లింగయ్య ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను శుక్రవారం మంథని ఎంఎల్ఎ దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పరామర్శించారు. లింగయ్య కుటుంబంకు ప్రగాడ సానుభూతిని పలికి సంతాపం ప్రకటించారు.

## ఏజెన్సీ ప్రజల మనస్సు దోచిన వీరేశం సేవలు

**-ఆదివాసీ సంఘాల బలోపేతానికి ఎంతో కృషి**

**-జాతరను తలపించే విధంగా వీరేశం అంతిమయాత్ర**



**మేడారం, ప్రభాతవార్త :**

ఏజెన్సీలోని అన్ని వర్గాల ప్రజలను మంచి మనస్సుతో చూసుకున్నాడని కొర్నిబెల్లి వీరేశం సేవలను కొనియాడారు. శుక్రవారం తెల్లవారుజామున గుండెపోటుతో హఠాత్మరణం చెందిన ఈ సమాచారాన్ని కొర్నిబెల్లి వీరేశం మరణవార్తను తెలుసుకున్న నాలుగు జిల్లాలోని ఉద్యోగులు, ప్రజాసంఘాలు, ఉపాధ్యాయులు అన్ని వర్గాల ప్రజలు, పాత్రికేయులు భారీ ఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ఆదివాసీ సంఘాల బలోపేతానికి ఎంతో కృషి చేశాడన్నారు. ప్రజలందరూ కలిసి మెలిసి బతకాలనేది రాజ్యాంగ లక్ష్యమని సూచించారన్నారు. అంతేకాకుండా బడుగు, బలహీన ఆదివాసీ దళిత మైనార్టీ వర్గాల ప్రజల్లో నెలకొన్న సమస్యలను అందరిని ఏకం చేసి పరిష్కరించే విధంగా పాటు పడేదన్నారు. కొర్నిబెల్లి వీరేశం తుడుందెబ్బ సంఘంలో గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి అధికార ప్రతినిధి వరకు ఎన్నో విధాల పదవులను అలంకరించి ఇటు ప్రభుత్వం చేత అటు కులసంఘాలతో, అధికారులతో ఎన్నో మన్ననలు పొందారని, ఆయన కుటుంబ సేవలు మరువలేనివని అన్నారు. ఇదిలా ఉండగా టీడీపీ పార్టీకి కొర్నిబెల్లి వీరేశం అండవేసిన చెయ్యిగా సేవలందించేది. ఇటీవల కాలంలో కాంగ్రెస్ పార్టీకి తన సేవలను వినియోగిస్తూ పార్టీ అభివృద్ధి కృషి చేశాడు. అందు చేతనే వీరశం మరణ వార్త విన్న ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అందరూ అధికారులు, కలెక్టర్‌లు, ఐటిడిఏ పీవోలు, ఎమ్మెల్యేలు సైతం జాతరను తలపించే విధంగా తరలి వచ్చారు. అంతిమయాత్రలో పాల్గొని వీరేశం ఆత్మకు శాంతి కలిగే విధంగా నివాళులు అర్పించారు.

## కొర్నిబెల్లి వీరేశానికి నివాళులు అర్పించిన బడే నాగజ్యోతి

**తాడ్వాయి ప్రభాతవార్త:**



తుడుందెబ్బ ఆదివాసీ హక్కుల పోరాట సమితి సీనియర్ నాయకుడు, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు కొర్నిబెల్లి వీరేశం గుండెపోటుతో గురువారం రాత్రి మరణిచంగా శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ అభ్యర్థి బడే నాగజ్యోతి భర్త ఎట్టి జగదీష్ హాజరై భౌతిక దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దండుగుల మల్లయ్య, సీనియర్ నాయకులు దుర్గం రమణయ్య, పొడెం కృష్ణ ప్రసాద్, డిద్ది మోహనరావు, శ్రీనివాసరెడ్డి, ఇంద్రా రెడ్డి, రాజమౌళి, యాదిరెడ్డి నాగమ్మ, రాజశ్రీ, ట్రస్టు బోర్డు చైర్మన్ శివయ్య, రేగ నర్సయ్య, గ్రామ కిమటీ అధ్యక్షులు కొర్నిబెల్లి శేషగిరి, వివిధ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.




## జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై సమీక్ష




**కాటారం, అక్టోబర్27, ప్రభాతవార్త**

కాటారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో శుక్రవారం ఉపాధి హామీ పనులపై స్థానిక ఎంపిడివో మాలోత్ శంకర్‌నాయక్ ఆధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలకు డిఆర్‌డిఓ పురుషోత్తం ముఖ్య అతిథిగా హాజరు కాగా ఉపాధి హామీ పథకం పనులపై సమీక్ష నిర్వహించగా కాటారం, మహాదేవ్‌పూర్, మహాముత్తారం, పలిమెల, మల్హర్ మండలాలకు చెందిన ఫీల్డ్ అసిస్టెంట్‌లు, టెక్నికల్ అసిస్టెంట్‌లకు లేబర్ రిపోర్టు పెంచటం, హాజరు నమోదు చేయటం, జీయో టాకింగ్, ఆధార్ సీడింగ్, నర్సరీ పనులపై చర్చించారు. ఈ సమీక్షలో ఎంపిఓ ఉపేంద్రయ్య, ఏపిఓ వెంకన్న, ఈసి నాగేందర్, పంచాయతి కార్యదర్శులు, ఎఫ్ఏలు హాజరయ్యారు.

## కాంగ్రేస్‌లో పలువురి చేరిక



**కాటారం, అక్టోబర్27, ప్రభాతవార్త**

కాటారం మండలం చింతకాని గ్రామంకు చెందిన బిఆర్ఎస్, ఇతర పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రేస్ పార్టీలో మంథని ఎంఎల్ఎ దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సమక్షంలో శుక్రవారం చేరారు. సర్పంచ్ ఫిరోజ్‌ఖాన్, మాజీ ఎంపిటీసీలు కోసరి భాస్కర్, రాజేందర్ ఆద్వర్యంలో పలువురి కాంగ్రేస్ పార్టీలో చేరగా శ్రీధర్‌బాబు కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పంతగాని సమ్మయ్య, పార్టీ మండల అద్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, కిరణ్, సమ్మయ్య, సారయ్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఒడిపిలవంచలో ఉచిత వైద్య శిభిరం



**కాటారం, అక్టోబర్27, ప్రభాతవార్త**

కాటారం మండలం ఒడిపిలవంచ గ్రామంలో ఉచిత వైద్య శిభిరం నిర్వహించటం జరిగింది. ఆరోగ్య శిభిరంలో బీపీ, షుగర్ వ్యాదులను పరీక్ష చేసి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అదే విధంగా సీజనల్‌గా వచ్చే వ్యాదుల గురించి పలు సూచనలు చేశారు. మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటి గుంటల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని కోరారు. ఎయిర్‌కూలర్, టైర్స్, కొబ్బరి బొండాలు వంటి వాటిలో నీటిని నిల్వ ఉండకుండా జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తిరుపతిరెడ్డి, ఏఎన్ఎం శ్యామల, ఆశా వర్కర్‌లు వెంకటలక్ష్మి, అంజూ, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# హన్మకొండ వార్త

## కాంగ్రెస్ సెకండ్ లిస్ట్ రిలీజ్

**వరంగల్ పశ్చిమ కాంగ్రెస్ అభ్యర్థిగా నాయిని : ఇక సమరమే**



**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:**
ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న కాంగ్రెస్ సెకండ్ లిస్టును కాంగ్రెస్ శుక్రవారం సాయంత్రం విడుదల చేసింది. ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలోని 7 నియోజకవర్గాలకు అభ్యర్థులను ఖరారు చేయగా డోర్నకల్ నియోజకవర్గాన్ని పెండింగ్‌లో పెట్టింది. వరంగల్ పశ్చిమ కాంగ్రెస్ అభ్యర్థిగా నాయిని రాజేందర్‌రెడ్డికి అదిష్టానం అవకాశం కల్పించింది. ఇక్కడ చివరి వరకు ప్రయత్నం చేసిన జంగా రాఘవరెడ్డిని అదిష్టానం పిలిపించుకొని బుజ్జగిస్తున్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ సెకండ్ లీస్టులో వర్ధన్నపేట కేఆర్.నాగరాజు, వరంగల్ తూర్పు కొండ సురేఖ, పరకాల రేవూరి ప్రకాష్‌రెడ్డి, జనగామ కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, పాలకుర్తి యం.యశస్వినిరెడ్డి, మహబూబాబాద్ డా.మురళీనాయక్‌కు ఖరారు చేయగా ఇప్పటి వరకు మొదటి రెండో విడుతలలో మొత్తం 11 నియోజకవర్గాలకు అభ్యర్థులను ఖరారు చేసింది. కాగా డోర్నకల్ నియోజకవర్గాన్ని పెండింగ్‌లో పెట్టింది. కాగా కాంగ్రెస్, బిఆర్ఎస్ మధ్య నువ్వా నేనా అనే విధంగా పోటీ ఉండబోతున్నట్లు తెలుస్తోంది.

## తప్పులను కప్పి పుచ్చికుంటున్న బిఆర్ఎస్

**-బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెసర్ విజయచందర్ రెడ్డి**



**పరకాల, అక్టోబర్ 27, ప్రభాతవార్త**
కాళేశ్వరం లక్ష్మీ బ్యారేజ్ పిల్లర్ కుంగడం విద్రోహ చర్య అని తప్పులను బిఆర్ఎస్ కప్పి పుచ్చికుంటున్నందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి అన్నారు. ఆయన శుక్రవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు వరల్డ్ వండర్‌గా చెప్పుకున్న వారు ఇప్పుడు వరల్డ్ బ్లండర్‌గా తయారైందని అన్నారు.ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుకు రీ డిజైన్ పేరుతో మేడిగడ్డకు మార్పు చేసి 80 వేల కోట్లకు ప్రతిపాదనలు పెంచి మళ్లీ తదనంతరం లక్ష 30 వేల కోట్లకు పెంచారని ప్రాజెక్టుకు వ్యతిరేకం కాదని వారు చేసిన తప్పుడు డిజైన్లను వ్యతిరేకం అని,తెలంగాణ ప్రభుత్వం ప్రజలను మాయ మాటలతో మభ్యపెడుతున్నారని కాళేశ్వరం ప్రాజెక్టుకు బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.మేడిగడ్డ ప్రాజెక్టుకు ఎలక్ట్రిసిటీకి అయ్యే ఖర్చు దాదాపుగా 7వేల కోట్లు ఉంటుందని తెలిపారు.ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్, కాజం గురు ప్రసాద్, రాష్ట్ర నాయకులు దేవునూరు మేఘనాథ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మేకల రాజవీరు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌పి జయంతిలాలు, పట్టణ ప్రధాన కార్యదర్శిలు గాజుల నిరంజన్, కుక్కల విజయ్ కుమార్, ఉపాధ్యక్షులు పాలకుర్తి తిరుపతి, మాజీ మున్సిపల్ చైర్మన్ మార్త రాజభద్రయ్య, సీనియర్ నాయకులు దంచనాల సత్యనారాయణ, భాస్కరాచారి, పిట్ట వీరస్వామి, దుబాసి వెంకటస్వామి, బలబద్ర రాజు, మంద రామేశ్వర్, మాజీ వార్డ్ మెంబర్ దారణ, నారాయణదాసు, కానుగుల గోపినాథ్, కక్కు రాజు తదితరులు పాల్గొన్నారు.

## మానవ అంతర్గత పోరాట ఫలితమే టెక్నాలజీ



**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 27 ప్రభాతవార్త :**
మానవ అంతర్గత పోరాట ఫలితమే నేటి టెక్నాలజీ అడ్వాన్స్మెంట్ అని కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కళాశాల కో ఎడ్యుకేషన్ ఈసీఈ డిపార్ట్‌మెంట్, మెకానికల్ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్‌ల సంయుక్త నిర్వహణలో విశ్వవిద్యాలయ సెనెట్ హాల్‌లో మూడురోజుల ఫాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం మ్యాట్ ల్యాబ్ అండ్ 3డి ప్రింటింగ్ అప్లికేషన్స్ ఇన్ ఇంజనీరింగ్ ఈనెల 27-29 ప్రిన్సిపాల్ ఆచార్యపి.మల్లారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ప్రారంభ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మంచి అకాడమిక్ వాతావరణం కేయూలో కొనసాగుతుందని, మరిన్ని కొలబరేటివ్ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. విదేశాల్లో మ్యాట్ ల్యాబ్‌కు మంచి డిమాండ్ ఉందని, రోబోలు డేటా ఎనాలసిస్ ప్రాధాన్యత పెరిగిందన్నారు. కేయూకు గొప్ప పూర్వ విద్యార్థుల సమూహం ఉందని, ప్రజాస్వామ్య బద్దంగా ప్రత్యామ్నాయాలతో ప్రశ్నించే తత్త్వం కలిగి ఉండాలన్నారు. బాలికల సంఖ్య పెరిగిందని, నిరంతర అకాడమిక్ ఆక్టివిటి జరగాలన్నారు. కార్యక్రమంలో ఆచార్య ఆర్.మల్లికార్జునరెడ్డి, ఆచార్య కె.అశోక్‌రెడ్డి, డాక్టర్ సిహెచ్.రాధిక, ఆసిం ఇక్బాల్ పాల్గొన్నారు.

## స్పోకెన్ ఇంగ్లీష్ దరఖాస్తుకు ఆహ్వానం



**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 27 ప్రభాతవార్త :**
విశ్వవిద్యాలయ ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచింగ్ సెంటర్ ఆధ్వర్యంలో ఆరు వారాల స్పోకెన్ ఇంగ్లీష్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు స్పోకెన్ ఇంగ్లీష్‌తోపాటు సాఫ్ట్ స్కిల్స్, కమ్యునికేషన్ స్కిల్స్‌పై శిక్షణ ఇవ్వను న్నట్లు ఆసక్తిగల అభ్యర్థులు విశ్వవిద్యాలయ విద్యార్థులు అయినట్లయితే రూ.వేయి ఇతరులు రూ.1500 రుసుముతో ప్రవేశం పొందవచ్చునని, మరిన్ని వివరాలకు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్ చూడవచ్చునని, ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచింగ్ సెంటర్ సంచాలకులు డాక్టర్ ఆర్.మేఘనరావు ఒక ప్రకటనలో తెలిపారు.

## కాంగ్రెస్‌లో పలువురు చేరిక



**చెన్నారావుపేట, అక్టోబర్ 27, ప్రభాతవార్త**
మండలం ఎల్లాయిగూడెం కాలనీ నెంబర్ 2 మాధవ్‌నగర్ కాలనీ నుండి 40 కుటుంబాలు, బోడమాణిక్యతండా గ్రామ పంచాయతీ రావుజ్యతండా నుండి 21 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో మండల పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి దొంతి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, మండల నాయకులు, మండల కమిటీ సభ్యులు క్లస్టర్ బాధ్యులు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు గ్రామ కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ మహిళా విభాగం అధ్యక్షురాలుగా శ్రీదేవి



**నల్లబెల్లి, అక్టోబర్ 27, ప్రభాతవార్త**
నల్లబెల్లి మండల భారత రాష్ట్ర సమితి పార్టీ మహిళా అధ్యక్షురాలుగా మండలంలోని నాగరాజుపల్లి గ్రామ సర్పంచ్ గోనె శ్రీదేవిని ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు పార్టీ మండల అధ్యక్షుడు బానోతు సారంగపాణి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశానుసారం మహిళా విభాగం అధ్యక్షురాలుగా గోనె శ్రీదేవిని ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు మిగతా కార్యవర్గాన్ని త్వరలో ప్రకటిస్తామని ఆయన తెలిపారు. తనపై నమ్మకంతో మండల అధ్యక్షురాలుగా నియమించిన నర్సంపేట ఎమ్మెల్యే పెద్దికి పార్టీకి మండల అధ్యక్ష కార్యదర్శులు, క్లస్టర్ ఇంచార్జిలకు నాయకులకు ఆమె కృతజ్ఞతలు తెలియజేయడంతో పాటు పార్టీ భలోపేతానికి, రాభోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే పెద్దికి మెజార్టీని తీసుకొస్తానని ఆమె తెలిపారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న బీఆర్ఎస్ పార్టీ నాయకుడుకు మండల నాయకుల పరామర్శ



**తాడ్వాయి ప్రభాతవార్త:**
తాడ్వాయి మండలం కాటాపూర్ గ్రామానికి చెందిన షేక్ ఇస్మాయిల్ అనారోగ్యంతో బాధపడుతుండగా ఇవారిని శుక్రవారం పెరక సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు, బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు దిడ్డి మోహన్‌రావు, మాజీ ఎంపీటీసీ, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ముంద్రాతి రాజమౌళి, మాజీ జెడ్పిటిసి రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి, తాడ్వాయి మండల సోషల్ మీడియా అధ్యక్షులు బందెల తిరుపతి, మాజీ గ్రామ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్, మాజీ ఎంపీటీసీ జానక నర్సింగరావు, మహిపతి లక్ష్మయ్య, పాలకుర్తి బాబు, గడ్డం సత్యం, పల్లెర్ల మహేశ్వర చారిలు పరామర్శించి వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించారు.

## చల్లా ధర్మారెడ్డి హైట్రిక్ తథ్యం

**-కార్యకర్తలు సమరోత్సహంతో పనిచేయాలి - పట్టణ అధ్యక్షుడు డాక్టర్ మడికొండ శ్రీను**



**పరకాల, అక్టోబర్ 27, ప్రభాతవార్త**
పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి హైట్రిక్ తథ్యమని గెలుపు కోసం పార్టీ కార్యకర్తలు సమరోత్స హంతో సమిష్టిగా పనిచేయాలని టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు డాక్టర్ మడికొండ శ్రీను కోరారు. శుక్రవారం పట్టణంలోని 36, 37, 38, 39, 40 42, 43 పోలింగ్ బూత్ కమిటీల సమావేశం పట్టణ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించగా పార్టీకి చెందిన మాజీ ప్రజాప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, సమన్వయ కమిటి సభ్యులు పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ పట్టణ కమిటి అనుబంధ సంఘాల నాయ కులతో బూత్ కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ బూత్ స్థాయి కమిటీ సభ్యులకు దశ దిశా నిర్దేశం చేస్తూ ప్రతి వంద మందికి ఒక బూత్ కమిటీ సభ్యుడిని నియమించాలని ప్రతి గడపకు కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మన పార్టీ మేనిఫెస్టోను ప్రతి ఒక్కరికి తెలియజేయాలని కోరారు. దేశంలో ఏ రాష్ట్రంలో అమలు కాని సంక్షేమ పథకాలు మన రాష్ట్రంలో అమల వుతున్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రం యావత్ దేశ ప్రజలకు దిక్సూచిగా మారింద న్నారు. తెలంగాణలో అమలువుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలు దేశంలో మరెక్కడ లేవ న్నారు. సమన్వయ కమి టీ సభ్యులు సోదా రామకృష్ణ, రేగూరి విజయ పాల్‌రెడ్డి, నిప్పాని సత్యనారాయణ, బండి సారంగపాణి, చందుపట్ల రమణారెడ్డి, పావుశెట్టి వెంకటేశ్వర్లు, శ్రీశైలంగౌడ్, కౌన్సిలర్లు పసుల లావణ్య రమేష్, దామెర మొగిళి, నల్లెల జ్యోతి, అనిల్, అడుప రాము, చందుపట్ల సుజాత తిరుపతిరెడ్డి, నాయకులు నల్లెల్ల లింగమూర్తి, కందుకూరి వేణుగోపాల్, రాజేందం్‌రెడ్డి, జాఫర్ రిజ్వి, నక్క చిరంజీవి, దుంపూటి నాగరాజు, తంగెళ్లపల్లి సత్యమూర్తి, బెజ్జంకి కర్ణాకర్, బుస్స భద్రయ్య, సుదమల్ల రమేష్, దుప్పటి సాంబశివుడు, చెరుకు సుధాకర్, బండి నరేష్, మార్త విక్రమ్, ఉడుత సుమన్, అడుప రఘుపతి, బొచ్చు శ్రీను, స్వామి, పోషనపల్లి నాగరాజు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో రాజకీయ ప్రత్యామ్నాయ శక్తిగా అవతరిస్తున్న జనసేన పార్టీ

**-జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ శివకోటి యాదవ్**




**నర్సంపేట, అక్టోబర్ 27, ప్రభాతవార్త**

నియోజకవర్గంలో రాజకీయ ప్రత్యామ్నాయ శక్తిగా జనసేన పార్టీ అవతరిస్తున్నదని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ శివకోటి యాదవ్ అన్నారు. శుక్రవారం జనసేన పార్టీ కార్యాలయంలో పార్టీలో చేరికల కార్యక్రమం సందర్భంగా నియోజకవర్గంలో రాజకీయ పరిస్థితులపై ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ బీసీ బిడ్డగా మీ ఇంటి బిడ్డగా ముందుకు వస్తున్న జనసేనకు ఒక్క అవకాశం ఇవ్వండి, సుపరిపాలన అంటే ఏమిటో చూపిస్తానని అన్నారు. గత 30 ఏళ్ల నుంచి అగ్రవర్ణాలు పరిపాలిస్తున్న సంపూర్ణ అభివృద్ధికి నోచుకొని నర్సంపేట నియోజకవర్గం, అధికార పార్టీ నేతల భూకబ్జాలు, రియల్ ఎస్టేట్ మాఫియా పెరిగాయి తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదని అన్నారు. నియోజకవర్గంలో అధికార పార్టీ వైఫల్యాలను ఎండ కట్టడంలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు విఫలం చెందాడు, సరిగ్గా ఎన్నికలకు ఆరు నెలల ముందు ప్రజల్లోకి వచ్చి హడావిడి చేశారని అన్నారు. ఎన్నికల సమయంలో యువశక్తిని నిర్వీర్యం చేస్తూ, యువతను ప్రలోభాలకు గురిచేస్తూ పెదదోవ పట్టిస్తున్న అధికార, ప్రధాన ప్రతిపక్ష నాయకులు. ఒక జెండా, ఎజెండా తేకుండా ఎన్నికల సమయంలో స్వలాభం కోసం పార్టీలు మారుతున్న కొంతమంది అధికార, ప్రతిపక్ష నేతల తీరును ప్రజలు గ్రహించాలని అన్నారు. ప్రజా సంక్షేమం కోసం, యువతకు మార్గ నిర్దేశం చేస్తూ, మహిళలకు పార్టీలో సముచిత గౌరవిస్తూ, పార్టీ భావాజాలనికి కట్టుబడి పని చేసేది జనసేన పార్టీ అని అన్నారు. జనసేన పార్టీ సిద్ధాంతాలకి ఆకర్షితులై పార్టీలో చేరిన నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన యువత మహిళలు పార్టీలో చేరుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు వంగ మధు, ఒర్సు రాజేందర్, ఎలబోయిన డేవిడ్, బొబ్బ పృథ్వీరాజ్, వీర మహిళ నాయకురాలు కోల మౌనిక, లహరి, జనసైనికులు రవి, కార్తీక్, అబిషేక్, మిలాన్, విష్ణు, భాస్కర్, ప్రశాంత్, ప్రభాస్, మాస్, వీర మహిళలు మాధవి, శ్యామలత పార్టీలో చేరిన తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వమే ప్రజా ప్రభుత్వం

**- మాజీ ఎమ్మెల్యే దొంతి**



**నల్లబెల్లి, అక్టోబర్ 27, ప్రభాతవార్త**

కాంగ్రెస్ ప్రభుత్వమే అన్ని వర్గాల ప్రజలకు ప్రజా ప్రభుత్వంగా సంక్షేమ పథకాలను అందజేస్తుందని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని శనిగరం, రుద్రగూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ భారతీయ జనతా పార్టీకి సంబంధించిన కార్యకర్తలు నాయకులు 30 కుటుంబాలు శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరాయి. వారికి దొంతి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా దొంతి మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో పదేండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఒరగబెట్టింది ఏమి లేదని మోసపూరిత వాగ్దానాలతో తప్పా ముఖ్యమంత్రి కేసిఆర్ చేసిన ఒక్క మంచి పని సైతం లేదన్నారు. దళితులను, బీసీలను అన్ని వర్గాల ప్రజలను మోసం చేసే పథకాలు పెట్టి ప్రజా ద్రోహం చేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. నాడు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టించిన ఇందిరమ్మ ఇండ్లే తప్పా బిఆర్ఎస్ ప్రభుత్వం చెప్పిన డబుల్ బెడ్రూమ్ ఇండ్ల ఆచూకే లేదన్నారు. ఇప్పటికైనా ప్రజలు గమణించి ముఖ్యమంత్రి కేసిఆర్కు బిఆర్ఎస్ ప్రభుత్వానికి రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో సరైన బుద్ధిచెప్పడంతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఆయన కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయంతో పాటు సంక్షేమ పథకాలు అందుతాయని గమణించిన వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, మాజీ మండల వర్కింగ్ కమిటి అధ్యక్షుడు మాలోతు చరణ్సింగ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పురుషోత్తమ సురేష్, నాయకులు దుంపెల్లి ఇంద్రారెడ్డి, కరుణాకర్, సదయ్య, భాస్కర్, ఎన్ఎస్యూఐ నియోజకవర్గ ఇంచార్జి బేతి భరత్, గాదె కర్ణాకర్, ముత్తారెడ్డి, సురేష్, ఆయా గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పెండెం కట్టయ్య వర్ధంతి వేడుకలు



**నర్సంపేట, అక్టోబర్ 27, ప్రభాతవార్త**

పెండెం కట్టయ్య 26వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కరుడుగట్టిన కాంగ్రెస్ నేత స్వాతంత్ర్య సమరయోధుడు నర్సంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం చివరి శ్వాస వరకు అహర్నిశలు పోరాడిన నేత పెండెం కట్టయ్య అని కాంగ్రెస్ పార్టీ నర్సంపేట నియోజకవర్గ అభ్యర్థి దొంతి మాధవరెడ్డి అన్నారు. శుక్రవారం కీర్తిశేషులు పెండెం కట్టయ్య 26వ వర్ధంతి సందర్భంగా నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అధ్యక్షులు బత్తిని రాజేందర్ ఆధ్వర్యంలో నర్సంపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించిన అనంతరం దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో అనేక సందర్భాల్లో కమ్యూనిస్టులతో ఎన్నో పోరాటాలు చేసి కాంగ్రెస్ పార్టీ ఉనికిని చాటిన గొప్ప వ్యక్తి కట్టయ్య అని పార్టీ బలోపేతానికి వారు చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ ప్రాంత అభివృద్ధికి ఎన్నో సేవలను అందించారని ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ తక్కళ్లపల్లి రవీందర్ రావు, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, నర్సంపేట మండల అధ్యక్షులు బానోతు లక్ష్మన్ నాయక్, జిల్లా ఓబీసీ అధ్యక్షులు ఒర్సు తిరుపతి, కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్, మాజీ ఎంపీపీ చింతల సాంబరెడ్డి, మాజీ ఎంపిటిసి కాట ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గుంటి వీర ప్రకాష్, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నూనె పద్మ, ఇస్లావత్ పద్మబాయి, మసూద్, సందీప్, రమాదేవి, వెంకన్న, రాజేశ్వర్ రావు, రవికుమార్, క్రాంతి రెడ్డి, వెంకటేశ్వర్లు, మురళీ, రమేష్, శ్రీనివాస్, రమేష్, మురళి, రతన్కుమార్, శ్రీనివాస్, అమల, ప్రసన్న, మనీష్, ఉత్తమ్, రంజిత్, రాజు, రాహుల్, అఖిల్, సాయి పటేల్, మనోజ్ కుమార్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# మూడుతండా గ్రామంలో భారీగా కాంగ్రెస్లో చేరికలు

**నెక్కొండ, అక్టోబర్ 27, ప్రభాతవార్త**



మండలంలోని మూడు తండా గ్రామ పంచాయతీ పరిధిలోని బాద్యాతండా, లడాయి గడ్డతండా నుండి 25 కుటుంబాలు కాంగ్రెస్ని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్రెడ్డి ఆదేశానుసారం వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మండల అధ్యక్షుడు సంపని సూరయ్య ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో మళ్లీ వచ్చేది కేసిఆర్, బిఆర్ఎస్ పార్టీనే అని నర్సంపేటలో రెండవ సారి ఎమ్మెల్యేగా పెద్ది సుదర్శన్రెడ్డి భారీ మెజార్టీతో గెలుస్తున్నాడని రాష్ట్రంలో గిరిజనుల కోసం దేశంలో ఏరాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో కేసిఆర్ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జాటోతు రమేష్నాయక్, జడ్పిటిసి సరోజ హరికిషన్నాయక్, మండల సీనియర్ నాయకులు కొమ్ము రమేష్యాదవ్, బక్కి కుమారస్వామి, సోషల్మీడియా ఇంచార్జి మాతంగి రాజు, నాయకులు చర్ల సుధీర్రెడ్డి, వార్డు సభ్యులు, బోడ బాలు,, బూక్య చిన్నా, లావుడ్య మహేందర్, లావుడ్య నరేషన, బాదావత్ వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.




# లింగగిరిలో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

**చెన్నారావుపేట, అక్టోబర్ 27, ప్రభాతవార్త**



మండలంలోని లింగగిరి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం ఇంటింటి ప్రచారం చేపట్టారు. గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు చిందం కుమార్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు గడపగడపకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ అమలు చేయబోయే ఆరు గ్యారంటీ పథకాలపై ప్రజలకు అవగాహన కలిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని బిఆర్ఎస్ పార్టీ చెప్పే దొంగ మాటలు నమ్మకండి అని గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు చిందం కుమార్ అన్నారు. ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్ 4000 నెల వారి పింఛన్, 10 లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీబీమా, రైతులకు రెండు లక్షల రుణమాఫీ, నిరుద్యోగులకు ప్రతి నెల 4వేల నిరుద్యోగ భృతి కల్పిస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఈ పథకాలను అమలు చేస్తామి హామి ఇచ్చారు. అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ మాట ఇస్తే చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల నాయకులు మాదారపు చరణ్, మాజీ సర్పంచ్ బొమ్మనపల్లి గణేష్, మాజీ ఎంపిటిసి బూడిద పెద్ద వెంకన్న, వార్డు మెంబర్ చీకటి రాజు, మంద స్వామలు, భూపెల్లి ప్రసాద్, జక్కుల సాల్మన్, కూరపాటి సంపత్, రాకం వెంకన్న, రాగ రామచంద్రు, మాదారపు కోర్నేలు, ఎనోస్, సుందరయ్య, బంటు, వినయ్, కనుకల కర్ణాకర్, కనుకుల మురళి తదితరులు పాల్గొన్నారు.

# దళితుల అభివృద్ధికి ప్రభుత్వ సహకారం

**చెన్నారావుపేట, అక్టోబర్ 27, ప్రభాతవార్త**



అట్టడుగున ఉన్నటు వంటి దళితుల అభి వృద్ధికి సంక్షేమానికి ప్రభుత్వం అందించిన సహకారం ఎప్పటికి మరిచిపోలేని టిఆర్ఎస్ ఎస్సీ సెల్ నియోజకవర్గ కన్వీనర్ కల్లెపెల్లి సురేష్ అన్నారు. మండలంలోని లింగగిరి గ్రామంలో గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాదారపు శ్రీను అధ్యక్షతన దళితులతో సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళిత పక్షపాతిగా ఉంటూ దళితుల సంక్షేమం కోసం అభివృద్ధి కోసం అహర్నిశలు పాటుపడుతూ దళితులు ఆత్మగౌరవంతో జీవించాలనే ఉద్దేశంతో డైరి ప్రాజెక్టు ద్వారా పాడిగేదెల పథకం దళితబంధు, కళ్యాణలక్ష్మి, దళిత విద్యార్థుల కోసం స్కిల్ డెవలప్మెంట్, ఉచిత ట్రేనింగ్లాంటి ఎన్నో కార్యక్రమాలు తీసుకురావడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ డివిజన్ కమిటీ నాయకులు కోట డేవిడ్, బేకుల స్వామి, నమిండ్ల సురేష్, సాదు నర్సింగరావు, సర్పంచ్ మాదారపు భాస్కర్, కడగండ్ల యాకయ్య, బర్ల ప్రవీణ్, వివిధ కుల సంఘాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన బిఎస్పి పార్టీని బలోపేతం చేయాలి

**దుగ్గొండి, అక్టోబర్ 26, ప్రభాతవార్త**

గ్రామ గ్రామాన బిఎస్పి పార్టీని బలోపేతం చేసేవిధంగా ప్రతి కార్యకర్త నిరంతరం పాటుపడాలని బిఎస్పి రాష్ట్ర కార్యదర్శి నర్సంపేట ఇంచార్జి డా.గుండాల మధన్కుమార్ అన్నారు. మండలంలోని గిర్నిబావిలో శుక్రవారం బిఎస్పి పార్టీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకులు ఎన్నికల ముందు ఇచ్చిన వగ్దానాలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలం అయ్యారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఇంటికో ఉద్యోగం వస్తుందని అనుకుంటే ఒక్కరి కూడా రాలేదన్నారు. మాయమాటలతో ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. పార్టీకోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు మంచి గుర్తింపు ఉంటుందన్నారు. భోయే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. నర్సంపేట నియోజకవర్గ ప్రజలు ఒక్కసారి ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మంద శ్యామ్, రమేష్, గజ్జి దయాకర్, రాములు, కుమార్, మనోజ్కుమార్, రమేష్, సుధాకర్, చాండ్, యాకోబ్ తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## పీఓ, ఏపీఓల శిక్షణ తరగతుల ఏర్పాట్లు పూర్తి చేయాలి

**ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**ములుగు, అక్టోబర్ 27, ప్రభాతవార్త :**
ఎన్నికల సిబ్బంది పీఓ, ఏపీఓలకు నిర్వహించనున్న శిక్షణ తరగతుల ఏర్పాట్లను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలను ఆమె శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 28, 29 వ తేదీలలో పీఓ, ఏపీఓ లకు మాస్టర్ ట్రైనర్స్‌తో మొదటి రోజు 450 మందికి, రెండవ రోజు 350 మందికి శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ డి.ఎస్ వెంకన్న, కలెక్టరేట్ ఏఓ ప్రసాద్, ములుగు తహసీల్దార్ విజయ భాస్కర్, జిల్లా ఎన్నికల ట్రైనింగ్ నోడల్ అధికారి సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు.

## దళితులకు, రైతులకు వ్యతిరేకి కెసిఆరే

-మండల పార్టీ అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ



**గోవిందరావుపేట ప్రభాతవార్త:**
దళితులకు రైతులకు వ్యతిరేకి కెసిఆర్‌ఆరే అని, రైతులకు గిట్టుబాటు ధర ఇచ్చింది కాంగ్రెస్ పార్టీనే అని మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం వద్ద మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్ ఆధ్వర్యంలో మండల ముఖ్య నాయకుల సమావేశాన్ని ఏర్పాటు చేయగా, ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ హాజరై మాట్లాడుతూ..రైతు వ్యతిరేకి, దళిత వ్యతిరేకి కాంగ్రెస్ పార్టీ అని అంటున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులకు నిజంగా సిగ్గు ఉండాలి అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ భూసంస్కరనల చట్టం తెచ్చి దళితులకు భూములు పంపిణీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి ఉందని, ఇందిరమ్మ ఇండ్ల ద్వారా ముఖ్యంగా లబ్ధి చేకూరింది దళితులకు అని అన్నారు. నిజమైన దళిత వ్యతిరేకి కేసిఆర్ అని 2014 ఎన్నికల్లో దళిత ముఖ్యమంత్రి చేస్తానని చెప్పి తెలంగాణ రాష్ట్ర దళితులను మోసం చేశాడు అని, దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తానని చెప్పి ఇవ్వకుండా మరొకసారి దళితులను మోసం చేశాడని, వర్షపు నీటిని అదుపు చేయడానికి, కుంటలు తవ్వించి, చెరువులకు మరమ్మతులు చేయించి, నదులకు ప్రాజెక్టులు కట్టి, వ్యవసాయాన్ని అభివృద్ధి చేసింది కాంగ్రెస్ పార్టీ, రైతలకు ఉచిత విద్యుత్ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ, రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ, రైతులకు భూములకు పంపిణీ చెసింది కాంగ్రెస్ పార్టీ అని, రైతులకు ఏకకాలంలో పంట రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుంది అని అన్నారు. రైతుబంధు ప్రతి ఏటా అక్టోబర్ నెలలో రైతుల ఖాతాల్లో జమ చేసే ప్రభుత్వం ఈ సారి ఎందుకు వేయలేదు, ఎన్నికలు దగ్గర పడుతున్నాయి అనే సోయి లేదా బిఆర్ఎస్ పార్టీకి, అయినా కాంగ్రెస్ పార్టీ ఏం చేసింది అనే కొందరు అధికార పార్టీ నాయకులు ముందు కాంగ్రెస్ పార్టీ చరిత్ర తెలుసుకొని మాట్లాడాలని, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు అందరూ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌లో చేరిన వైఎస్సార్‌టిపి, బిజెపి, కాంగ్రెస్ నాయకులు

**నాయకులు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు**



**వెంకటాపూర్, అక్టోబర్ 27, ప్రభాతవార్త :**
ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని బూర్గుపేట గ్రామంలోని వైఎస్సార్‌టిపి, బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు శుక్రవారం మండల అధ్యక్షులు లింగాల రమణా రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరేందుకు వచ్చిన బిజెపి, కాం గ్రెస్ నాయకులకు బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు బండ సతీష్, గాజుల నర్సయ్య, నీలాల రాకేష్, బండ బద్రి, నీరాల శ్రీను, నీలాల సురేష్ బిజెపి నుండి మండల కిసాన్ మోర్చ అధ్యక్షుడు లెక్కల రవీందర్ రెడ్డి, నాయకులు వేల్పుల సుదర్శన్, ఉప్పుల రత్నాకర్ రెడ్డి లతో పాటు వెంకటాపూర్ మండల కేంద్రంలో వైఎస్సార్ టిపి మండల అధ్యక్షులు బల్ల ప్రతాప్, జిల్లా అధికార ప్రతినిధి మెట్టు సురేష్‌లకు జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు గులాబీ కండువా కప్పి పార్టీలో చేర్చుకున్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ కేసిఆర్ చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై బిఆర్ఎస్ చేరుతున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మల్క రమేష్, సర్పంచ్ మేడబోయిన అశోక్, డిసిసిబి డైరెక్టర్ మాడ్గుల రమేష్, ఎంపీటీసీ కుందారపు మధూకర్, బిఆర్ఎస్ మండల సమన్వయ కమిటీ సభ్యులు గై అశోక్, బుర్ర సమ్మయ్య గౌడ్, కూరేళ్ల రామాచారి, ఏర్ల వెంకన్న, చంటి భద్రయ్య, ఆకిరెడ్డి రామ్మోహన్ రావు, పెరుక నర్సింగ రావు, ఉమ్మడి సాంబయ్య, బాషవేని పోశాలు, జ్ఞానేందర్, సాద యాదగిరి, చీకుర్తి మధు యాదవ్, మూడు వీరేష్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు రామిండ్ల రాజేందర్, దగ్గు ప్రభాకర్ రావు, కడివెండి వెంకట స్వామి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ను విమర్శించే హక్కు బిఆర్ఎస్‌కు లేదు

**ములుగు మండల అధ్యక్షులు ఎండీ. చాంద్ పాషా**



**ములుగు, అక్టోబర్ 27, ప్రభాతవార్త :**
కాంగ్రెస్ పార్టీని విమర్శించే హక్కు బిఆర్ఎస్ నాయకులకు లేదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎండీ . చాంద్ పాషా అన్నారు. ములుగు మండల కేంద్రంలో వర్కింగ్ ప్రసిడెంట్ నల్లెల భరత్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల ముఖ్య నాయకుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు ఏరువా సతీష్ రెడ్డి, పోచం పల్లి శ్రీనివాస్ రెడ్డిలు కాంగ్రెస్ విమర్శించడం సరికాదని అన్నారు. బిఆర్ఎస్ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే ప్రజలకు లబ్ది చేయాలని ఆశిస్తే ఎన్నికల కోడ్‌కు ముందే ఎందుకు లబ్దిదారులకు లబ్ది చేకూర్చలేదని ప్రశ్నించారు. 2014 లో సిఎం కేసిఆర్ దళితులను ముఖ్యమంత్రిని చేస్తానని చెప్పి తెలంగాణ దళితులను మోసం చేశారని అన్నారు. దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని ఇప్పటి వరకు ఇవ్వలేదని, దళిత బందు రెండవ విడత ఇస్తానని చెప్పి నమ్మించి ఎన్నికల సమయం వరకు కాలయాపన చేశారని ఆయన ఆరోపించారు. రైతులకు సాగునీటిని అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఎన్నో చెరువులు, కుంటలు తవ్వించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కూచన రవళి రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, నాయకులు బొక్క సత్తిరెడ్డి, బండి శ్రీనివాస్, కంబాల రవి, నూనేటి శ్యాం, మట్టెవాడ తిరుపతి, చింతనిప్పుల బిక్షపతి, మొగిలి, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలపై కుట్ర చెయ్యొద్దు

-ములుగు రైతు బంధు సమితి అధ్యక్షులు పల్లా బుచ్చయ్య



**కన్నాయిగూడెం ప్రభాతవార్త:**
కన్నాయిగూడెం మండల కేంద్రంలో కన్నాయిగూడెం మండల ఉపాధ్యక్షుడు రాంబాబు ప్రధార కార్యదర్శి పూజారి సత్యనారాయణ ఆధ్వ ర్యంలో పార్టీ ముఖ్యనాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్ర మానికి ములుగుజిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు పల్లా బుచ్చయ్య హాజరై మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఎంపీ, ఉత్తమ్ కుమార్ రెడ్డి, రైతుల పట్ల వివక్ష చూపుతున్నారని అన్నారు. రైతు బంధు, దళితబంధు, బీసీ బంధు, మైనార్టీ బందు, ఇవ్వద్దని ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులకు రైతులపై గౌరవం ఉంటే, రైతుబంధు, దళిత బంధు ఇచ్చే విధంగా వివిధ పథకాలు అమలు జరిగే విధంగా ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేయ్యాలని ఎన్నికల కమిషన్‌కు ప్రభుత్వ పథకాలు అమలు కాకుండా చేసినా ఫిర్యాదును ఉపసంహరించు కోవాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మూడు గంటలు కరెంటు సరిపోతుంది అంటున్నారని ధరణి వెబ్సైట్ తీసేస్తామని దానిని బంగాళాఖాతంలో కాలుపుతామని ప్రగల్బాలు పలుకుతున్నారని ఆయన అన్నారు. కాబట్టి తెలంగాణ ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి బారాసా ప్రభుత్వాన్ని గెలిపించాలని అన్నారు. కర్ణాటకలో మోసపూరిత వాగ్దానాలు చేస్తున్నారని వారిని నమ్మవద్దని పల్లా బుచ్చయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు కావేరీ కృష్ణ, కన్నాయిగూడెం టౌన్ అధ్యక్షులు వావిలా రాంబాబు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు వెంకటయ్య, నరసింహారావు, జనగాం రవీందర్ పాల్గొన్నారు.

## బడే నాగజ్యోతి గెలుపే మా లక్ష్యం

-గ్రామ కమిటీ అధ్యక్షుడు వంగూరి ప్రభాకర్

**గోవిందరావుపేట ప్రభాతవార్త:**
మచ్చాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం గ్రామ కమటీ అధ్యక్షులు వంగరి ప్రభాకర్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మండల అధ్యక్షురాలు సూరపునేని సాయికుమార్, ఎంపీపీ సుడి శ్రీనివాస్ రెడ్డి, పిన్నింటి మధుసూదన్ రెడ్డిలు హాజరై మాట్లాడుతూ..మూడవసారి ముఖ్యమంత్రిగా కేసిఆర్‌ని మన నియోజకవర్గంలో నుంచి బడే నాగజ్యోతిని గెలిపించుకునే దిశగా మచ్చాపూర్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు కృషి చేయాలని కోరారు. గెలుపు లక్ష్యంగా తీసుకొని ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని వారు పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ పార్టీలోకి చాగంటి సాగర్‌ను పార్టీ జెండా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మచ్చాపూర్ సర్పంచ్ రేగూరి రవీందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి లకావత్ నరసింహ నాయక్, పృథ్వీరాజ్ ఉట్ల, తలసిల ప్రసాద్, సమన్యాయ సమితి సభ్యులు, భూక్యా దేవా నాయక్, బుర్ర సురేందర్ సమన్వయ సమితి సభ్యులు, డాక్టర్ హేమాద్రి సీనియర్ నాయకులు, చల్వాయి సర్పంచ్ ఈసం సమ్మయ్య, అధికార ప్రతినిధి బూరేటి మధు, సీనియర్ నాయకులు ఉట్ల మోహన్, అల్వాల కనకయ్య, దూడపాక రాజేందర్, వార్డ్ నెంబర్ లేంకల రమేష్, మండల నాయకులు గుమ్మడి ప్రసాద్, చిన్నస్వామి, గుమ్మడి ప్రవీణ్, పున్నం అజయ్ కుమార్, బూత్ ఇన్చార్జీలు, 100ఓట్ల ఇన్చార్జీలు బూత్ ఏజెంట్లు, సీనియర్ నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



# అహంకారపూరిత వ్యాక్యలు చేస్తున్న చల్లా ధర్మారెడ్డి జాగ్రత్త

**-కార్యకర్తలకు పెద్దన్నగా నేనున్నా...**
**-ప్రజల సొమ్మును గోదావరి పాలు చేసిన బిఆర్ఎస్**
**-పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి**



అక్టోబర్ 27, ప్రభాతవార్త

అహంకారపూరిత మాటలు మాట్లాడుతున్న చల్లా ధర్మారెడ్డి జాగ్రత్త అని పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి హెచ్చ రించారు. శుక్రవారం పరకాల పట్టణ బిజెపి కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు మార్త భిక్షపతి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డితో కలిసి మాట్లాడుతూ చల్లా ధర్మారెడ్డి తనకు సమానమైన వ్యక్తి పోటీలో లేడని అహంకార పూరిత మాటలు మాట్లాడుతున్నాడని చల్లా ధర్మారెడ్డిని ఢీకొట్టేందుకు ఇప్పుడు బిజెపి పార్టీ ఉందని గుర్తు చేశారు. ఇంతకు ముందు ఎన్నికలలో బిజెపి చివరి నిమిషంలో పరకాలకు రావడంతో గెలిచిన విషయం మర్చిపోవద్దని హెచ్చరించారు. ఎంతోమంది రాజకీయ అను భవజ్ఞులు ఎన్నికల్లో ఏదో ఒకసారి ఓడిపోవడం తప్పదని అలాంటి వారి కంటే నీవేమైనా గొప్ప వాడివా అని ప్రశ్నించారు. పరకాల మున్సిపల్ ఎన్ని కలలో నీవు నిలబెట్టిన కౌన్సిలర్లు ఏ రోజైనా గెలిచారా అని ప్రశ్నించారు. 2014 నీవు నిలబెట్టిన వారు ఒకరు కూడా గెలవలేదని అదేవిధంగా 2019లో మున్సిపల్ ఎన్నికలల్లో 11 మంది కౌన్సిలర్లను డబ్బులు పెట్టి కొన్న విషయం మర్చిపోవద్దని, ఎన్నికలు ఉంటే బిఆర్ఎస్ పార్టీ గెలిచేదే అని అన్నారు. హామీలు నెరవేర్చని బిఆర్ఎస్ పార్టీని ప్రజలు నమ్మట్లేదని ఎన్నికల దగ్గర పడుతున్న సమయంలో సంక్షేమ పథకాల పేరు చెప్పి ప్రజలను మోసం చేశారని, పరకాల నియోజకవర్గంలో చల్లా ధర్మారెడ్డి ఏ గ్రామానికి వెళ్ళిన గ్రామస్తులందరూ బహిష్కరిస్తారని హెచ్చ రించారు. 2018 ఎన్నికలలో చిన్న నాయకులకు 10వేలు, పెద్ద నాయయకులకు 50వేల చొప్పున ఇచ్చి కొనుక్కున్న ఘనత నీదని ఇప్పుడు మొలు గూరి రావడంతో కార్యకర్తలకు రేటు పెంచిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. బిజెపిలో ప్రతి రోజు చేరికలు జరుగు తున్నాయని వాటిని భరించ లేక నీ కార్యకర్తలకే కండు వాలు కప్పుకొని బిజెపి నాయకులు టిఆర్ ఎస్లో చేరినట్లు ప్రకటనలు చేయడం విడ్డర మన్నారు. బలహీన వర్గాల ప్రజలు నీ గుండాలను, నిన్ను గ్రామాలలో రాకుండా తరమడం ఖాయమని అన్నారు. కార్యకర్తలకు పెద్దన్నలాంటి వాడివని ప్రతి ఒక్కరు నీతో తిరిగిన నాయకులు కూడా మీ సమాచారం నాకు చెబు తున్నారని గుర్తు చేశారు. బిజెపి పార్టీ ఒక కార్యకర్త బిఆర్ఎస్ కార్యకర్తలకు వంద మందితో సమానమని గుర్తు చేశారు. రాబోయే ఎన్నికల్లో పరకాలలో బిజెపి పోటీ కాంగ్రెస్ మాత్రమేనని బిఆర్ఎస్ పార్టీ మూడో స్థానంలో ఉంటుందని అన్నారు. పరకాల నియోజకవర్గంలో గెలిచేది బిజెపి పార్టీ అని ప్రతి ఒక్కరు బిఆర్ఎస్ చేసి అక్రమాలకు, అన్యాయాలకు ఎదిరిస్తూ బిజెపి పార్టీకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తారని అన్నారు.

# పాత కొత్త పథకాలతో సాగిన కేసీఆర్ ప్రసంగం

ప్రభాతవార్త ప్రతినిధి, మహబూబాబాద్

కేసీఆర్ ప్రసంగం ఇప్పటి వరకు అమలు జరుగుతున్న పాత పథకాలను వివరిస్తూ తిరిగి బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేసే కొత్త పథకాలను కూడా ఈ సభలో వివరించాడు. శుక్రవారం మహబూబాబాద్ జిల్లాకేంద్రంలో ఎమ్మెల్యే అభ్యర్థి శంకర్‌నాయక్ అధ్యక్షతన జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ ప్రసంగిస్తూ తమ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం నిరంతరం కృషిచేస్తుందని దేశంలో ఎక్కడా అమలు జరుగని పథకాలను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్నామని అన్నారు. రైతుబంధు, 24గంటల కరెంట్ ఏ రాష్ట్రంలో కూడా లేదని కేవలం తెలంగాణ రాష్ట్రంలోనే ఉందని తెలిపారు. అయితే కాంగ్రెస్



వారు ఈ పథకాలను ఉంచకుండా కుట్ర చేస్తున్నారని అందులో భాగమే రైతులకు తమ ప్రభుత్వం ఇస్తున్న రైతుబంధును బంద్‌చేయాలని ఎన్నికల కమీషన్‌కు పిర్యాదు చేశారని దీనిని రైతాంగం గుర్తుంచుకోవాలని కోరారు. ప్రస్తుతం అమలు జరుగుతున్న పథకాలతో పాటు తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంకా అనేక పథకాలను ముందుకు తీసుకపోతామని అందులో భాగమే రైతులకు రూ.16వేలు, ఆసరా పెన్షన్ల పెంపు, సన్నబియ్యం, 400లకే గ్యాస్, మహిళలకు 3వేలు ఇస్తామని చెప్పారు. 60ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ప్రజలు అనేక కష్టాలు పడ్డారని కాని



తెలంగాణ ప్రభుత్వం వచ్చిన ఈ పదేళ్లలో ప్రజల కష్టాలు పోవడమే కాక పల్లెల్లోని చెరువులు నిండుకుండల్లా ఉండి వచ్చని పైర్లతో కళకళలాడుతున్నాయని అందుకు కారణం తెలంగాణ రాష్ట్రం ఏర్పడడం వల్లనే జరిగిందని తెలంగాణ రాష్ట్రం రావడానికి తన ప్రాణాలను పణంగా పెట్టానని అభివృద్ధి చెందుతున్న తెలంగాణను పూర్తిగా నష్టం చేయడం కోసం కాంగ్రెస్ మోసపూరిత మాటలు చెప్పి ప్రజలను వంచించే ప్రయ త్నం చేస్తుందని ఈ విషయంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ప్రజలను కడుపులో పెట్టుకొని సాదుకునే బిఆర్ఎస్‌కే తిరిగి పట్టం కట్టాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం వచ్చి ఉండకపోతే మానుకోట జిల్లా అయ్యేది కాదు.. మెడికల్ కాలేజీ వచ్చేది కాదు.. ఇంజనీరింగ్ కాలేజీ రాకపోయుండేది దీనికి తోడు జిల్లా కేంద్రం అభివృద్ధి చెంది ఉండకపోయేదని దీనం తటికి కారణం మన రాష్ట్రంలో మనమే పాలించు కోవడం వలన సాధ్యమైందని గిరిజనులు ఎక్కువగా ఉండి వెనుకబడి ఉన్న ఈ ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధిచేయడం కోసం నిరం తరం కృషిచేస్తున్నామని అందులో భాగంగానే గిరిజనులకు పోడు హక్కు కల్పించి వారిలో వెలుగులు నింపామని అందుకే మరల ప్రజలు మహబూబాబాద్ నియోజకవర్గం నుండి శంకర్‌నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించి మూడవసారి బిఆర్ఎస్ ప్రభుత్వంకు పట్టంకట్టాలని కోరారు. ఈ సభలో మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతిరాథోడ్, ఎంపి మాలోతు కవిత, ఎమ్మెల్సీలు తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, మధుసూదనాచారి, ఎమ్మెల్యేలు రెడ్యానాయక్, జెడ్పిచైర్మన్ కుమారి ఆంగోతు బిందు, మాజీ ఎంపి సీతారాంనాయక్, మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, వైస్‌చైర్మన్ ఎండి.ఫరీద్, బిఆర్ఎస్ అర్బన్ యువజన అధ్యక్షుడు యాళ్ల మురళీధర్‌రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ చిట్యాల జనార్దన్, మార్నేని వెంకన్న, తేళ్ల శ్రీను, కన్న తదితరులు పాల్గొన్నారు.

**-బిఆర్ఎస్‌లో చేరిన గండు సావిత్రమ్మ..**

దివంగత నేత గండు ఐలయ్య సతీమణి మాజీ ఎమ్మెల్సీ గండు సావిత్రమ్మ టిడిపి పార్టీకి రాజీనామ చేసి శుక్రవారం సిఎం సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. సావిత్రమ్మకు సిఎం బిఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# నరసింహస్వామిని దర్శించుకున్న అడిషనల్ కలెక్టర్

మంగపేట రూరల్ ప్రభాతవార్త:

మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనృసింహస్వామి వారిని ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్ దర్శించుకున్నారు. ముందుగా ఆలయ సంప్రదాయం ప్రకారం ఆలయ అర్చకులు రాజశేఖర్ శర్మ, రాఘవ చార్యులు, ఈశ్వర్ చంద్ శర్మ స్వాగతం పలికారు. తరువాత గర్భాలయంలో స్వామి వారికి వారి పేరు మీద అర్చన చేసి స్వామి వారి విశిష్టత వివరించి తదనంతరం ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు శేషవస్త్రాలు అందజేశారు. వీరి వెంట మంగపేట మండల తహశీల్దారు వీరాస్వామి, ఎంపీడీఓ కర్నాటి శ్రీధర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ కుమార స్వామి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ఆసరా పెన్షన్‌దారుల నుండి ఇంటి పన్ను, నల్లా పన్నుల వసూలు..!

నడికూడ,(ప్రభాతవార్త):

తెలంగాణ ప్రభుత్వం పేదలకు ఇచ్చే ఆసరా పెన్షన్‌దారుల నుండి ఇంటిపన్ను, నల్లా పన్నులు వసూలు చేయడం పలువురు పెన్షన్ లబ్దిదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం అర్హత కలిగిన వారికి వృద్యాప్య పెన్షన్, వికలాంగుల పెన్షన్లు వితంతు పెన్షన్లతో పాటు ఇతర లబ్దిదారులకు పెన్షన్ అందిస్తున్నది. కొందరు వృద్దులు పెన్షన్ డబ్బులతోనే వారి జీవనాన్ని గడుపుతున్నారు. వైద్యానికి, ఇతర అవసరాలకు నెల మొత్తం సరిపెట్టుకుంటున్నారు. వారికి ఆసరాగా ప్రభుత్వం ఇచ్చే పెన్షన్ డబ్బుల నుండి పన్నులు వసూలు చేయడం ఆశ్చర్యానికి గురి చేస్తుందని పలువురు భావిస్తున్నారు. ఇంటికి పెద్ద కొడుకుగా సీఎం కేసీఆర్ ఆసరాగా పెన్షన్ డబ్బులు పెంచి నెల నెల పెన్షన్ అందిస్తున్నారని పెన్షన్‌దారులకు ఇంట్లో గౌరవం పెరిగిందని గ్రామాల్లో నాయకులు ఆర్భాటంగా ప్రచారాలు సాగిస్తున్నారు. కాని వారికిచ్చే పెన్షన్ డబ్బుల నుండి ఇంటి పన్ను, నల్లా పన్నులు వసూలు చేయడం పలు విమర్శలకు తావిస్తుంది. గ్రామంలో తిరిగి వసూలు చేయాల్సిన పన్నులను పెన్షన్లు ఇచ్చే వద్ద గ్రామపంచాయతీ సిబ్బంది కూర్చుని పెన్షన్‌దారుల పెన్షన్ డబ్బుల నుండి బిల్లులు వసూలు చేయడం పలువురు పెన్షన్ లబ్దిదారులు ఆగ్రహం వ్యక్తం చేయడం నడికూడ మండలంలోని పలు గ్రామాల్లో కనిపిస్తుంది.

## బిఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో జర్నలిస్టుల నిరసన

**- హామీలకే పరిమితమా..?**

మహబూబాబాద్, అక్టోబర్27, ప్రభాతవార్త



మహబూబాబాద్ జిల్లాకేంద్రంలో శుక్రవారం జరిగిన బిఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో సిఎం కేసిఆర్ మాట్లాడుతుండగా సభ మధ్యలో వివిధ సంస్థల్లో పనిచేస్తున్న జర్నలిస్టులు తమకు ఇచ్చిన హామీలు ఎప్పుడు నెరవేరుస్తారని ప్లకార్డులతో నిరసన తెలిపారు. జర్నలిస్టులకు గతంలో ఇచ్చిన హామీలైన అర్హులైన జర్నలిస్టులకు డబుల్‌బెడ్‌రూం ఇళ్లు ఇస్తామని నేటి వరకు అమలు చేయలేదని, తెలంగాణ ఉద్యమ జర్నలిస్టులకు ఎలాంటి గుర్తింపు ఇవ్వలేదని, జర్నలిస్టులకు ఇచ్చిన హెల్త్‌కార్డులు ఆసుపత్రులకు వెళితే అవి చెల్లవని యాజమాన్యాలు చెపుతున్నారని, జర్నలిస్టుల భృతి ఎమైందని ప్లకార్డులను ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు. జర్నలిస్టులకు సభలో కనీస సౌకర్యాలు కల్పించలేదని జర్నలిస్టులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని కోరారు.

## అంబేడ్కర్ కలలుకన్నా రాజ్యాధికారమే లక్ష్యం : జాతీయ మాలమహానాడు

నెల్లికుదురు,అక్టోబర్ 27, ప్రభాతవార్త



అంబేడ్కర్ కలలుకన్నా దళితులకు రాజ్యాధికారమే లక్ష్యమే పర మార్గంగా రాజ్యాంగ రక్షన కోసం, దళితుల హక్కులకోసం నిరం తరంగా సేవలు చేస్తు పోరాటం చేస్తున్న ఏకైక సంస్థ జాతీయ మాలమహానాడు అని జాతీయ మాలమహానాడు రాష్ట్ర పోలిట్‌బ్యూరో చైర్మెన్ అశోధ బాస్కర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని భస్టాండ్ సెంటర్లో తెలంగాణ మాల మహానాడు ఆవిర్భావ దినోత్సవంను పురస్కరించుకుని జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ మాలమహానాడు మండల అధ్యక్షులు కారెం ప్రశాంత్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ....జాతీయ మాలమహానాడు బలోపేతానికి మండలంలోని గ్రామాలన్నింటిలో గ్రామ కమిటీలను, జిల్లా కమిటీలను పటిష్టం చేయడం జరిగిందన్నారు. మాలలందరు ముందుకొచ్చి ఐఖ్యంగా మాలల హక్కులకోసం పోరాడలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మద్దెల రమేష్, మండల ఉపాధ్యక్షులు మయ్య రాంబాబు, అద్దంకి యువసేన మండల అధ్యక్షులు బాణాల సంజీవ, నెల్లికుదురు గ్రామశాఖ అధ్యక్షులు బూర్గుల రజని కుమార్, మండల నాయకులు గాజుల ఉప్పలయ్య, జంజిరాల రమేష్, గార వెంకన్న, గార రామచంద్రు, బొట్టుమంచి యాకయ్య, గార అనీల్, బచ్చు సత్తయ్య, గాజుల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చల్లాను లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించాలి

**-జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వర రావు**

*సంగెం, ప్రభాతవార్త*

త్వరలో జరుగుతున్న ఎన్నికల్లో పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని మూడోవసారి ఎమ్మెల్యేగా లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించి తీరాలని వరంగల్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటి చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వర రావు కోరారు. బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో భాగంగా సంగెం మండల పరిధిలోని గవిచర్ల, లోహిత, ఆశలపల్లి, కాపుల కనపర్తి, గుంటూరుపల్లి, ఎలుగురురంగంపేట్, వెంకటాపూర్ గ్రామల్లో ఆయా గ్రామ పార్టీ అధ్యక్ష ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశలకు నిమ్మగడ్డ వెంకటేశ్వర రావు జెడ్పిటిసి గూడ సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలనుద్దేశించి వెంకటేశ్వర రావు



మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు బడుగు బలహీన వర్గాల నిరుపేద కుటుంబాల కోసం ప్రవేశపెట్టిన వివిధ రకాల సంక్షేమ పథకాలను ప్రతి కుటుంబానికి ఇంటింటికి వెళ్లి వివరించాలని కాంగ్రెస్ బిజెపి పార్టీలు ఓటర్స్ ను మభ్యపెట్టే మోసకార్యమాటలను తిప్పి కొడుతూ ఓటర్స్ కు క్షుణ్ణంగా అర్థమయ్యేలా వివరించాలని ప్రతి ఓటు చల్లా ధర్మారెడ్డికే పడేలా కృషి చేసి లక్ష మెజార్టీతో గెలిపించాలని సర్పంచులకు, ఎంపిటిసిలకు, మండల కార్యకర్తలకు సూచంచారు. తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ మూడోసారి ముఖ్యమంత్రికి హ్యాట్రిక్ సాధించేది కేసిఆర్ అని ప్రతి కార్యకర్త సవాల్‌గా తీసుకొని సైనికుడిగా పని చేసి బిఆర్ఎస్ పార్టీని గెలుపు కోసం కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ పసునూటి సారంగపాణి, వైస్ ఎంపీపీ బుక్కా మల్లయ్య, మండల రైతు బంధు కన్వీనర్ కందకట్ల నరహరి, సర్పంచులు గుండేటి బాబు, దొనికేన రమాశ్రీనివాస్, కిషోర్ యాదవ్, మాజీ ఎంపీపీలు చొల్లేటి వీరచారి, దొనికేన మల్లయ్య, సంగెం గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అప్పె నాగర్జున శర్మ, నాయకులు జక్క మల్లయ్య, కోడూరి సదయ్య గౌడ్, మనుసూరి హలి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, యూత్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డబుల్ ఇంజన్ సర్కారుతోనే తెలంగాణ అభివృద్ధి

**-బిజెపి అభ్యర్థి లేగ రామ్మోహన్‌రెడ్డి**

*ప్రభాతవార్త ప్రతినిధి- వరంగల్:*

బిజెపి డబుల్ ఇంజన్ సర్కారుతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి లేగ రామ్మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఇంటింటికి బిజెపి కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం బిజెపి మండల అధ్యక్షుడు వడ్లకొండ రవి అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రాభోయే అసెంబ్లీ ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గంలో బిజెపి జెండా ఎగురవేయడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని అన్నారు. సీఎం కేసిఆర్ నియంతృత్వ పాలనకు చమరగీతం పాడాలంటే బిజెపి పార్టీ అధికారంలోకి రావాలని అన్నారు. పాలకుర్తి నియోజ కవర్గంలో మంత్రి ఎర్రబెల్లి దయా కర్‌రావు చేసిన అభివృద్ధి శూన్యమని అన్నారు. పాలకుర్తి ప్రజలను మంత్రి ఎర్రబెల్లి మాయమాటలతో మోసం చేశాడని అన్నారు. వచ్చే ఎన్నికల్లో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును చిత్తుగా ఓడించేందుకు ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు. పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు చైతన్యవంతులు అని ఆదరించి ఆశీర్వదిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని



అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కృష్ణారెడ్డి, బిక్షారెడ్డి, శ్రీమాన్, నూనె అనిల్, గద్దం నరేందర్, ఎనగందుల శ్రవణ్ కుమార్, రాపాకా ప్రశాంత్, గారె అశోక్, మంచాల సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# దారులన్నీ సీఎం కేసీఆర్ సభ వైపే...

**ప్రజా ఆశీర్వాద సభకు భారీగా తరలిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు**

*ఐనవోలు,ప్రభాతవార్త*

కాజీపేట పరిధి బట్టుపల్లి ఎస్ఆర్ జూనియర్ కళాశాల వద్ద శుక్రవారం నిర్వహించిన వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభకు నియోజకవర్గ వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఆటోలు,ద్విచక్ర వాహనాలు,కారుల్లో భారీగా తరలి వెళ్లడంతో దారులన్నీ సీఎం కేసిఆర్ సభ వైపే అన్న చందంగా మారింది.వర్ధన్నపేట మండల కేంద్రంలో ఎంపీపీ అప్పారావు,జడ్పీటీసీ మార్గం బిక్షపతి,మండల పార్టీ అధ్యక్షుడు తుళ్ల కుమారస్వామి ఆధ్వర్యంలో భారీగా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తరలి వెళ్లగా ముందుగా జై కేసిఆర్ జైజై అరూరి రమేష్ అని నినాదాలు చేసి అనంతరం జడ్పీటీసీ మార్గం బిక్షపతి,ఎంపీపీ



అప్పారావు బిఆర్ఎస్ పార్టీ జె ండాను ఊపి ప్రారంబి ంచారు. ఐనవోలు మండల కేంద్రంలో ఎంపీపీ మార్నేని మధుమతి రవీందర్‌రావు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ప్రజా ఆశీర్వాద సభకు భారీగా తరలి వెళ్లారు.సర్పంచ్ జన్ను కుమారస్వామి బిఆర్ఎస్ పార్టీ జెండా ఊపి ప్రారంభించారు.మహిళలు,రైతులు,యువకులు అధిక సంఖ్యలో సభకు బయలు దేరి వెళ్లారు.గ్రామాలల్లో సర్పంచ్‌లు,గ్రామ పార్టీ అధ్యక్షుల ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు సభకు భారీగా తరలి వెళ్లారు.కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కేఆర్ నాగరాజు ఖరారు

*ఐనవోలు,ప్రభాతవార్త*

వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యే టికెట్ కోసం ఆశావాహులు మాజీ సీపీ కేఆర్ నాగరాజుతో పాటు విద్యావేత్త జన్ను పరంజ్యోతి, నియోజకవర్గ ఇంచార్జ్ నమిండ్ల శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నరుకుడు వెంకటయ్యలు దరఖాస్తు చేసుకున్నారు. కాగా ఎన్నికల సమయం సమీపిస్తున్న తరుణంలో బిఆర్ఎస్,బిజెపి పార్టీలు ఎమ్మెల్యే అభ ్యర్ధులను ప్రకటించి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్ధిని కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించక పోవడంతో అధిష్టానం ఎవరికి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చిన వారి గెలుపు కోసం పని చేస్తామని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వారి అభిప్రాయాన్ని బహిర్గతంగా వ్యక్త పరుస్తూ



నిరు త్సాహం చెందగా శుక్ర వారం ఎట్టకేలకు వర్ధ న్నపేట కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కేఆర్ నాగ రాజును కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఖరారు చేసింది. దీంతో నియోజక వర్గంలో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం జోరందుకుంది.

## వరంగల్ వార్త

# కదలని ఎసిపి, సిబ్బందికి సహకరించని అధికారి

**ఉన్నతాధికారుల ఆదేశాలు పట్టించుకోని ఎసిపి అధికారి నిర్లక్ష్యంతో కాలనీ వాసుల తిప్పలు**

*వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 27, ప్రభాతవార్త*



గ్రేటర్ మహానగరం 4వ డివిజన్‌లోని రెడ్డి కాలనీ, శ్రీరంగ హస్పిటల్ పరిధిలో గల కాలనీకి మాస్టర్ ప్లాన్ ప్రకారం 15 అడుగుల సర్వీస్ లైన్ రోడ్డును కొంతకాలం క్రితం ఆ కాలనీలో కొందరు ఏకంగా రోడ్డును ఆక్రమించి కనీసం నడవడానికి వీలు లేకుండా వాహనాలు పోకుండా ఇంటి నిర్మాణాలు చేపట్టారు. ఈ విషయంపై బల్దియా కమిషనర్ ఆగస్ట్ 31న రోజున అడిషనల్ డైరెక్టర్ వెంకన్నను అక్రమ నిర్మాణాలను తొలగించాలని ఆదేశించారు. వీరు ఆదేశించినప్పటికీ సంబంధిత ఎసిపి ఖలీలుద్దీన్ స్థానికంగా ఉన్న ఈ సమస్యలను ఇప్పటి వరకు పర్యవేక్షించకపోగా రోడ్డును అక్రమించి నిర్మించిన ఇంటి నిర్మాణాలను తొలగించే విధంగా చర్యలు తీసుకోకపోవడం అలాగే సిబ్బందికి కూడా ఏ మాత్రం సహకరించడం లేదని స్థానికుల మధనయ చర్చ నడుస్తుంది. బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా అలాగే అడిషనల్ డైరెక్టర్ వెంకన్నను కలిసి 45రోజులు గడిచాయని, ముఖ్యంగా స్థానిక పెద్దలతో పాటు న్యాయమూర్తి కూడా కమిషనర్‌ను ఆశ్రయించిన వారి ఆదేశాలను కూడా పట్టించుకోకపోవడం పట్ల స్థానిక పెద్దలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. న్యాయంగా పోరాడి రోడ్డును ఆక్రమించిన ఇండ్లను చట్టబద్ధంగా కూల్చి వేయాలనే హైకోర్టు ఆర్డర్‌ను సైతం లెక్క చేయకపోవడం విడ్డూరమని స్థానికులు మండి పడుతున్నారు. బల్దియా కమిషనర్ సంబంధిత ఉన్నతాధికారి, కోర్టు ఆదేశాలను కూడా పట్టించుకోని అధికారిపై తగిన చర్యలు తీసుకోవాలని రోడ్డును ఆక్రమించి నిర్మించిన ఇండ్లను వెంటనే తొలగించాలని కాలనీ వాసులు స్థానిక పెద్దలు కమిషనర్‌ను కోరుతున్నారు.

# అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కేసు నమోదు

*ప్రభాతవార్త ప్రతినిధి- వరంగల్:*

మండలంలోని దౌలత్‌నగర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి పేరుతో సోషల్ మీడియాలో శుక్రవారం జరిగే కేసిఆర్ మీటింగ్‌కు హాజరైన వారికి ఒక్కొక్కరికి 250 రూపాయలు ఇస్తామని గురువారం పోస్టు చేశాడు. దీంతో దౌలత్‌నగర్‌కు చెందిన ఇతర పార్టీ నాయకులు సోషల్‌మీడియా పోస్టుకు సంబంధించి స్క్రీన్‌షాట్, గ్రూప్ అడ్మినిస్ట్రేటర్ షాట్, ఇంచార్జి ఫోటోతో కూడిన పోస్టింగ్‌ను వర్ధన్నపేట ఎలక్షన్ స్పెషల్ స్క్వాడ్ ఆఫీసర్లకు ఫిర్యాదు ఇచ్చారు. దీంతో రంగంలోకి దిగిన ఎలక్షన్ స్పెషల్ స్క్వాడ్ ఆఫీసర్లు విచారణ నిర్వహించి పర్వతగిరి పోలీసులకు కేసు నమోదు నిమిత్తం ఆధారాలతో సహ ఇచ్చినట్లు స్పెషల్ స్క్వాడ్ ఆఫీసర్ సురేష్ తెలిపారు.

# సీఎం కేసీఆర్‌కు మల్లన్న జ్ఞాపికను అందించిన మార్నేని

*ఐనవోలు,ప్రభాతవార్త*



కాజీపేట పరిధి బట్టుపల్లి ఎస్ఆర్ జూనియర్ కళాశాల వద్ద శుక్రవారం నిర్వహించిన వర్ధన్నపేట నియోజక వర్గ ప్రజా ఆశీర్వాద సభకు వచ్చిన సీఎం కేసీఆర్‌కు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్‌తో కలిసి డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్‌రావు ఐనవోలు మల్లికార్జునస్వామి చి త్ర జ్ఞాపికను అంద జేశారు.


జనగామ వార్త

# రైతుబంధును అడ్డుకోవడం కాంగ్రెస్‌పార్టీకి పరాకాష్ట

**- రైతులు బుద్ధిచెప్పే రోజులు వచ్చాయి**

**- బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కడియం శ్రీహరిని ఆశీర్వదించండి**

**-జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి**



*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

రైతుబంధును అడ్డుకోవడం కాంగ్రెస్‌పార్టీకి పరాకాష్టగా మారిందని, రైతులు వారికి బుదిచెప్పే రోజులు వచ్చాయని బీఆర్ఎస్‌పార్టీ రాష్ట్ర యువనాయకులు, లింగాలఘణపురం జడ్పీటీసీ గుడివంశీధర్‌రెడ్డి అన్నారు. లింగాలఘణపురం మండలం వడిచర్ల, పటేల్‌గూడెం, చీటూరు గ్రామాల్లో పర్యటించిన గుడివంశీధర్‌రెడ్డి గడప గడప ప్రచారంలో భాగంగా పార్టీ అభ్యర్థి కడియం శ్రీహరిని బలపరిచి ఆశీర్వదించాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతుబాంధవ్యుడు కేసీఆర్ అయితే రైతుబంధు ఆపి రాక్షసులుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మిగిలిపోవడం ఖాయం అన్నారు. రైతులకు ఉచిత కరెంటు, సబ్సిడీ ఎరువులు, రైతుబంధు, రైతుబీమా, ఐకేపీ వద్ద కొనుగోలు కేంద్రాలు ఇలా కేసీఆర్ నేతృత్వంలో దేశానికి అన్నపూర్ణంగా తెలంగాణ అవతరించిందన్నారు. రేపు మళ్లీ అధికారంలోకి వచ్చిన అనంతరం విడుతల వారిగా రైతుబంధు రూ.16వేల వరకు చేరుకుంటుందన్నారు. వ్యవసాయానికి పెద్దపీట వేసిన ఘనత మన కేసీఆర్‌దేనన్నారు. మన నియోజకవర్గంలో ఒక మంచి నాయకుడు కడియం శ్రీహరి దొరికారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోలని కోరారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు బొల్లంపల్లి నాగేందర్, సర్పంచ్‌లు కడారి కృష్ణ, దేవేంద్రమోహన్, ఎంపీటీసీలు తీగల సిద్దుగౌడ్, ఎర్ర సోమలక్ష్మీ, బోయిని రాజు, దూసరి సోమనర్సయ్య, రంగారెడ్డి, మాజీ ఎంపీటీసీ ఉప్పల మధు, మాజీ సర్పంచ్‌లు పొన్నాల శేఖర్‌రెడ్డి, కద్దూరి సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నీళ్ల ట్యాంకర్‌ను ఢీకొన్న రాజధాని ఎక్స్‌ప్రెస్ బస్సు

**-పలువురికి తీవ్రగాయాలు**

*జనగామ, అక్టోబరు 27 ప్రభాతవార్త :*



జనగామ జిల్లాలో జరిగిన రోడ్డుప్రమాదంలో పలువురు తీవ్రంగా గాయపడిన సంఘటన శుక్రవారం సాయంత్రం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి వరంగల్ నుంచి హైదరాబాద్‌కు వెళ్లుతున్న రాజధాని ఎక్స్‌ప్రెస్ బస్సు యశ్వంతాపూర్ బైపాస్ వద్ద నీళ్ల ట్యాంకర్‌తో వెళ్లుతున్న ట్రాక్టర్‌ను ఢీకొట్టింది. ఈసంఘటనలో బస్సుడ్రైవర్‌కు తీవ్రగాయాలు కాగా, బస్సులో ఉన్న పలువురు ప్రయాణీకులకు గాయాలు అయ్యాయి. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు.

## ప్రజాపాలనను గాలికి వదిలేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం

**- బీజేపీ అభ్యర్థి విజయరామారావు**

*జఫర్‌గడ్, అక్టోబరు 27 ప్రభాతవార్త :*



బీఆర్ ఎస్ ప్రభుత్వం ప్రజాపాలనను గాలికి వదిలేసి దండుకుం టున్నారని నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయరామారావు అన్నారు. శుక్రవారం జఫర్‌గడ్ మండలకేంద్రంలోని ఆర్యవైశ్య భవనంలో శక్తికేంద్ర ఇన్‌చార్జిలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలనను గాలికి వదిలేసి రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని అవినీతి పాలన రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని ఆరోపించారు. పదిహేను ఏళ్లుగా మంత్రిగా అధికార బలంతో తనకు పోటీగా ఉన్న అందరిని అణచివేసే కక్షా సాధింపు చేసిన వ్యక్తి అని ఆగ్రహం వ్యక్తంచేశారు. కేవలం అధికారం కోసం పార్టీలు మారే వ్యక్తి కడియం శ్రీహరి అని తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో మేము జై తెలంగాణ అని గర్జిస్తే ఎమ్మెల్యేగా ఉన్న కడియం శ్రీహరి ఉద్యమకారులను అణచివేసే ప్రయత్నం చేశారన్నారు. ప్రజలు మోడీని నమ్ముతున్నారని కొద్దిగా కష్టపడితే మనం ఎమ్మెల్యేగా గెలుస్తాం అని ధీమా వ్యక్తంచేశారు. సమావేశంలో మండల అధ్యక్షులు తౌటి సురేష్, రాష్ట్ర సంస్కృతి శాఖ కో కన్వీనర్ మహ్మద్ వలీపాషా, మండల ప్రధాన కార్యదర్శులు కొరుకొప్పుల నగేష్, చల్ల వినయ్, ఇల్లందుల సారయ్య, మారెపల్లి రవి, లింగస్వామి, మదన్ మోహన్‌తోపాటు శక్తి కేంద్రం ఇన్‌చార్జిలు, బూత్ అధ్యక్షులు, మండల నాయకులు పాల్గొన్నారు.

## కారు ఢీకొని గొర్రెలు మృతి

*దేవరుప్పుల, అక్టోబరు 27 ప్రభాతవార్త :*



దేవరుప్పుల మండలం జనగావు-నర్సాయ్యాపేట జాతీయ రహదారి కామారెడ్డిగూడెం బస్టాండ్ ప్రాంగణం వద్ద టీఎస్ 07హెచ్ డబ్ల్యు 1113నంబరుగల కియా కారు అతివేగంతో ఢీకొనగా కామారెడ్డి గూడెం గ్రామానికి చెందిన తాటిపెల్లి యాదగిరికి చెందిన నాలుగు గొర్రెలు మృతిచెందాయి. ఈసంఘటనలో సుమారు యాభైవేల ఆస్తినష్టం జరిగినట్లు బాధితుడు యాదగిరి ఆవేదన వ్యక్తంచేశారు.

## అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీలు అమలుచేస్తాం



*రఘునాథపల్లి, అక్టోబరు 27 ప్రభాతవార్త :*

త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేస్తున్న తనను ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థి సింగపురం ఇందిర కోరారు. గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా గురువారం రఘునాథపల్లి మండలంలోని మండేలగూడెం, ఎర్రగడ్డతండా, రామరాయనిబంగ్లా, మేకలగట్టు, పెద్దబండతండా, ఆంధ్రతండా, పొట్టిగుబ్బడితండా, మంగళిబండతండా గ్రామాలలో సింగపురం ఇందిర ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వం అని, అధికారంలోకి వస్తే తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను ఖచ్చితంగా అమలు చేయడం జరుగుతుందన్నారు. బీఆర్ఎస్ పాలన అంతా అవినీతి మయం అయ్యిపోయిందని, వారు చేపట్టిన ప్రాజెక్టులు, బ్రిడ్జిలు నాసిరకంగా నిర్మించి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. ఈసందర్భంగా పలు గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ నుంచి పలువురు నాయకులు కాంగ్రెస్‌పార్టీలో చేరారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి పింగిలి వెంకట్‌రెడ్డి, ఎంపీపీ మేకల వరలక్ష్మి నరేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ మాసంపల్లి లింగాజీ, జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్‌రెడ్డి, మండల అధ్యక్షులు కోళ్లరవిగౌడ్, ఎంపీటీసీలు పేర్ని ఉషారవి, రచ్చ సోమనాథ్, బానోతు భిక్షపతినాయక్, అల్లిబిల్లి కృష్ణ, సర్పంచ్‌లు ముప్పిడి శ్రీధర్, తుమ్మ విజయ మేరి పెండ్లి లావణ్య, తోటకూరి రమేష్, నీలం యువరాజ్, ఆయా గ్రామాల అధ్యక్ష, కార్యదర్శులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బచ్చన్నపేటలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

*బచ్చన్నపేట, అక్టోబరు 27 ప్రభాతవార్త :*

రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలనే ధ్యేయంతోనే ప్రభుత్వం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తుందని, రైతులు అందులోనే ధాన్యం విక్రయించాలని జనగామ డీపీఎం వినితరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని బచ్చన్నపేట, చిన్నరామన్‌చర్ల, పోచన్నపేట గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ఆమె ఏపీఎం నాగేశ్వరావుతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు దళారులను ఆశ్రయించకుండా నేరుగా కేంనరదాలకు ధాన్యం తీసుకరావాలని కోరారు. కార్యక్రమంలో కేంద్రం నిర్వాహకురాలు యాదలక్షీనమ, లలిత, ఉమారాణి, యాదలక్ష్మీ, మంగ, చైతన్యలతోపాటు సీసీలు విజయలక్ష్మీ,నర్సింహులు, సత్యనారాయణ పాల్గొన్నారు.

## జెయంజే ఇండస్ట్రీస్‌ను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

*రఘునాథపల్లి, అక్టోబరు 27 ప్రభాతవార్త :*



జెఎంజె ఇండస్ట్రిస్ రైస్‌మిల్ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఫాదర్ రెవ థామస్‌రెడ్డి కోరారు. శుక్రవారం మండలంలోని కంచనపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన జెఎంజె ఇండస్ట్రీస్ రైస్‌మిల్‌ను ఫాదర్ రెవ.తామస్ రెడ్డి గాదె చిన్నపురెడ్డి, ఏరువా అజిత్‌రెడ్డి కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మండల రైతుల అవసారలను దృష్టిలో ఉంచుకుని రైతులకు మేలు చేయాలనే సంకల్పంతో కంచనపల్లి గ్రామంలో ఇండస్ట్రీని నెలకొల్పడం జరిగిందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ యుగంధర్, ఎంపీపీ మేకల వరలక్ష్మి నరేందర్, కంచనపల్లి, నిడిగొండ పాక్స్ చైర్మన్‌లు చీమలపాటి రవీందర్, గంగిడి నరసింహారెడ్డి, మాజీ ఎంపీపీ వై.కుమార్‌గౌడ్, సర్పంచ్ గవ్వని విజయ నాగేశ్వర్‌రావు, ఎంపీటీసీలు కామెడి రమ్య, పేర్ని ఉష, కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు కోళ్లరవి తదితరులు పాల్గొన్నారు.

## నూతన దేవాలయ నిర్మాణానికి విరాళం అందజేత

*తరిగొప్పుల, అక్టోబరు 27 ప్రభాతవార్త :*

నూతనంగా నిర్మిస్తున్న కనకదుర్గ మాత ఆలయ నిర్మాణానికి మండలకేంద్రానికి చెందిన సాంబారి చంద్రకళ బలరాములు కుటుంబంచే వారి పూర్వీకులైన కీర్తిశేషులు సాంబారి వెంకటయ్య, రాధవ్వ జ్ఞాపకార్థం రూ.25,116 గ్రామసర్పంచ్ దామెర ప్రభుదాస్, ఉపసర్పంచ్ అంకం శ్రీనివాస్ సమక్షంలో విరాళంగా శుక్రవారం అందచేశారు. ఈసందర్భంగా గ్రామసర్పంచ్ మాట్లాడుతూ దుర్గా ఆలయ నిర్మాణానికి సహకరించిన బలరాములు కుటుంబానికి అమ్మవారి కృప ఎల్లవేళలా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యుడు ఆవుల సంపత్, వార్డుసభ్యులు పర్మాని కొమురయ్య, గాలి నాగరాజు పాల్గొన్నారు.



# గడప గడపకు కాంగ్రెస్..

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

కొడకండ్ల మండలంలోని రేగుల, రేగులతండా గ్రామాలలో శుక్రవారం మండలపార్టీ అధ్యక్షుడు ధరావత్ సురేష్‌నాయక్ ఆధ్వర్యంలో గడప గడపకు కాంగ్రెస్, పల్లె పల్లెకు ఝాన్సమ్మ కార్యక్రమంలో భాగంగా బతుకమ్మలు, బోనాలతో గ్రామప్రజలు, మహిళలు ఘనస్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించి సభలో పాల్గొన్నారు. ఈసందర్భంగా హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ పాలనలో చేసిందేమీ లేదని, కాళేశ్వరం ప్రాజెక్టుపేరు మీద లక్షలకోట్లు అవినీతికి పాల్పడ్డారని, కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో కేటీఆర్, కేసీఆర్ ఖజానా నింపుకున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో, పాలకుర్తి నియోజకవర్గంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తున్నారని, అధికారం కట్టబెట్టేందుకు సమయం ఆసన్నమైందని నియోజకవర్గం ప్రజలు సిద్ధంగా ఉండాలన్నారు. ఓటువేసే ముందు ఆలోచించాలని దొర్లస్వం చేసే



రాజ్యం కావాలా..? మన బాగు చూసే ప్రభుత్వం కావాలా ఆలోచించండి అన్నారు. కార్యక్రమంలో వెంగళ్‌రావు, ధరావత్ రాజేష్‌నాయక్, ప్రసాద్‌రెడ్డి, మహేందర్, బొమ్మరబోయిన శివకుమార్, భిక్షపతి, రామ్, శ్రీను పాల్గొన్నారు.

**– బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన జీబీతండా నాయకులు**

కొడకండ్ల మండలంలోని గుమ్మలబండ తండా గ్రామంలో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌పార్టీలో ముఖ్యనాయకులు, కార్యకర్తలు శుక్రవారం నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి, మండల అధ్యక్షులు ధరావత్‌సురేష్‌నాయక్, కాంగ్రెస్ పార్టీ గ్రామ ఇన్‌చార్జి ఆకవరం సోమేశ్వర్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. అనంతరం వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ధర్మారపు భిక్షపతి, అందె శ్రీవర్ణ,మహేందర్, భాష, హరిగోపాల్‌రెడ్డి, రవీందర్, సీతారాంనాయక్, రవీందర్, ఈర్యానాయక్, సీతారాం, చందులాల్ పాల్గొన్నారు.

## పాలకుర్తి వార్త

## శవరాజకీయాలు మానుకోవాలి..

జఫర్‌గఢ్, అక్టోబరు 27 ప్రభాతవార్త :



నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కడియం శ్రీహరిపై కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిర విమర్శలు చేయడం తగదని క్లస్టర్ ఇన్‌చార్జిలు ఇల్లందుల శ్రీనివాస్, అన్నం బ్రహ్మరెడ్డి అన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ అభ్యర్థిగా ప్రకటించడంతో స్టేషన్‌ఘన్‌పూర్‌కు వస్తున్న క్రమంలో నియోజకవర్గంలోని గర్మిల్లపల్లి గ్రామానికిచెందిన కొమురమ్మ అనుకోని క్రమంలో రైలు ప్రమాదంలో చనిపోతే దాన్ని అడ్డుపెటుకుని కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి ఇందిర కడియం శ్రీహరిపై విమర్శలు చేయడం సిగ్గుచేటు అన్నారు. కొమురమ్మ కుమారులు సైతం కడియం శ్రీహరిపై ప్రేమతోనే వచ్చిందని, ఎవరు ఒత్తిడి చేయలేదని చెప్పడం జరిగిందని, దీనిని గ్రహించని ఇందిర కావాలనే ఓట్లు దండుకోవడానికి శవరాజకీయాలు చేస్తుందని విమర్శించారు. కడియం ఎమరి గెలపు ఎప్పుడో ఖాయం అయ్యిందని, మెజార్టీకోసమే చూస్తున్నామన్నారు. దిగజారుడు విమర్శలు చేస్తే ఓట్లు రాలవని, ఓట్లనాడు గ్రామాలకొచ్చే టూరిస్టు నాయకులను గురించి ప్రజలు గమనిస్తున్నారన్నారు. కార్యక్రమంలో తీగల కరుణాకర్‌రావు, పెండ్లి స్వామి, యాకయ్య, మొగిలి, శ్రీధర్, నాగరాజు, అశోక్ పాల్గొన్నారు.

## కామారెడ్డిగూడెంలో కాంగ్రెస్‌పార్టీ సంక్షేమ కార్డుల పంపిణీ

దేవరుప్పుల, అక్టోబరు 27 ప్రభాతవార్త :



దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది కృష్ణమూర్తి, యువజన ప్రతినిధి ఉప్పల అనిల్ సూచనల మేరకు హనుమాండ్ల ఝాన్సమ్మ, కోడలు యశస్వినిరెడ్డి కాంగ్రెస్ పార్టీ గెలుపుకై శుక్రవారం కామారెడ్డిగూడెంలో ఇంటింటికి కాంగ్రెస్ ఆరు గ్యారంటీల కార్డులను పంపిణీ చేపట్టారు. పాలకేంద్రం చైర్మన్ ఎండి.రసూల్, గ్రామ అధ్యక్షుల ఒడపల్లి పుల్లయ్య, యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు కొంగరి ఉమేష్, ఉపాధ్యక్షులు పులిపంపులసురేష్, కోశాధికారి మారపల్లి మురళి, చింత నిఖిల్, చింత అశోక్, నారెడ్డి నర్సి రెడ్డి, స్వామి, చింత వెంకన్న, గుండు మల్లికార్జున్, కుమార్, యాదగిరి, జిలకర కిషన్, పాల్గొన్నారు.

## గల్లీ గల్లీకి బీఆర్ఎస్ ప్రచారంలో పార్టీ నాయకులు

చిల్పూర్, అక్టోబరు 27 ప్రభాతవార్త :

చిల్పూర్ మండలంలో నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి గెలుపుకోసం బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, క్లస్టర్ ఇన్‌చార్జిలు శుక్రవారం బుగులు వేంకటేశ్వరస్వామి దేవస్థాన కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, జిల్లా జడ్పీవైస్‌చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి మండలకేంద్రం, ఫతేషాపూర్, గార్లగడ్డతండా, కిష్టాజీగూడెం, వంగళపల్లి, రాజవరం, చిన్నపెండ్యాలలో ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా కడియం శ్రీహరిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఇల్లందుల హరిబాబు, జనగామ యాదగిరి, తాళ్లపల్లి పురుషోత్తం, కొయ్యడ రాందాస్, సాధం నరసింహులు, వెంకటయ్య, చేరాలు, మల్లారెడ్డి, వేముల వెంకటేశ్వర్లు, మారపాక వెంకటస్వామి, మారపాక రాజు, పుట్ట రాజశేఖర్‌రెడ్డి, డా.వెంకట్రాజం, ఎర్రబెల్లి శ్రీను, ఆనందం, రవి, సాధం, విష్ణువర్ధన్, పొన్నంది ఉప్పలయ్య, అజయ్, పురుషోత్తం, రాజు పాల్గొన్నారు.

– నేడు జరగబోయే ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి:

నియోజకవర్గ కేంద్రంలో జరగబోయే ప్రజా ఆశీర్వాద సభను అన్ని మండలాల నుంచి ప్రజలు భారీగా వచ్చి విజయవంతం చేయాలని చిల్పూర్ మండలసర్పంచ్ ఉద్దెమారి రాజ్‌కుమార్, దేవస్థాన కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, మండలసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు మామిడాల లింగారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు ఇల్లందుల హరిబాబు పాల్గొన్నారు.

## నేడు బచ్చన్నపేట మండలంలో పల్లా ప్రచార యాత్రలు

బచ్చన్నపేట, అక్టోబరు 27 ప్రభాతవార్త :



మండలంలోని తమ్మడపల్లి, చిన్నరామన్‌చర్ల, పోచన్నపేట గ్రామాల్లోజనగామ బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రచార యాత్ర కొనసాగుతుందని జనగామ రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి, మండలపార్టీ అధ్యక్షులు చంద్రారెడ్డి తెలిపారు. శుక్రవారం మండలకేంద్రంలో పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ ముందుగా కొడ్వటూరు సిద్దేశ్వరాలయంలో పూజలు చేసిన అనంతరం ప్రచారం ప్రారంభించడం జరుగుతుందన్నారు. మూడు గ్రామాల్లోనిర్వహించే ప్రచారాన్ని జయనరపదం చేయాలని ఆయా గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ, గ్రామశాఖ అధ్యక్షులకు సూచించారు. ఊరూరా బీఆర్ఎస్ జెండాలు, బతుకమ్మ, బోనాలు, ఆటపాటలతో ప్రచారాన్ని ఉధృతంగాలగించాలని, పల్లాకు ఘనస్వాగతం పలుకాలని పిలుపునిచ్చారు. ఈనెల 29న ఇటుకాలపల్లి, రామచంద్రాపూర్, కొన్నె, దబ్బగుంటపల్లి, లింగంపల్లి, మన్‌సాన్‌పల్లి, సాల్వాపూర్‌లో ప్రచారం ఉంటుందన్నారు. కార్యక్రమంలో బావండ్ల కృష్ణంరాజు, గంధమల్లనరేందర్, వడ్డేపల్లి ఉపేందర్‌రెడ్డి, వేణుగోపాల్, గుర్రాల నర్సి రెడ్డి, వినయ్, సందీప్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆస్తులు కాపాడాలి

తరిగొప్పుల, అక్టోబరు 27 ప్రభాతవార్త :

ప్రజా శ్రేయస్సుకోసం వినియోగించుకోవల్సిన కుంట శిఖం ప్రభుత్వ భుములు ఆక్రమణకు గురవుతున్నాయని బీజేపీ మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ అన్నారు.శుక్రవారం స్థానిక ఎమ్మార్వో నాగదివ్యకు ఈసందర్భంగా మెమోరాండం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రధాన రహదారికి అతి దగ్గరలో ఉన్న సర్వేనంబర్ 275, 277, 278 తరిగొప్పుల కుడుకుంట శిఖం, ప్రభుత్వ భూములలో కొందరు అక్రమ కట్టడ నిర్మాణాలు చేపడుతున్నారని, ప్రస్తుతం అధికారులు, రాజకీయ నాయకులు ఎన్నికల ప్రచార నిర్వహణలో ఉండగా ఇదే అదనుగా భావించి ఇష్టానుసారంగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని, నిర్మాణాలు ఆపివేయించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని కుంట శిఖాన్ని ప్రజా ఆస్తులను కాపాడాలని తహసీల్దార్‌కు వినతి పత్రం అందచేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి పబ్బోజు రామబ్రహ్మాచారి, తలకొక్కుల శ్రీనివాస్, కొన్నెరాజు, వీరకుమార్, మేకల కిష్టయ్య పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ వార్డు మెంబర్

రఘునాథపల్లి, అక్టోబరు 27 ప్రభాతవార్త :



మండలంలోని కన్నాయపల్లి గ్రామ కాంగ్రెస్‌పార్టీకి చెందిన వార్డుసభ్యులు మంతపురి యాదమ్మ బీఆర్ఎస్ పార్టీలో చేశారు. శుక్రవారం నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ గడపగడపకు ప్రచారం చేపట్టగా పార్టీ జిల్లా యువజన నాయకులు లోనే శ్రావణ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధకుడు కేసీఆర్ ముచ్చటగా మూడవసారి సీఎం కావడం ఖాయమని అన్నారు. పార్టీ సంక్షేమ పథకాలకు ఆకర్షితురాలై వార్డుసభ్యురాలు మంతపురి యాదమ్మ పార్టీలో చేరగా లోనే శ్రావణ్‌కుమార్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో సర్పంచ్ గంధమల్ల నర్సింగరావు, పార్టీ అధ్యక్షులు లోనె లక్ష్మయ్య, కన్వీనర్ నల్లూరి ఉపేందర్, రంగు ఉప్పలయ్య, సంజీవరెడ్డి పాల్గొన్నారు.

## మండలంలో ముమ్మరంగా బూత్ కమిటీల ఏర్పాటు

దేవరుప్పుల, అక్టోబరు 27 ప్రభాతవార్త :

మండలంలోని మాదాపురం గ్రామంలో ఉమ్మడి గ్రామపంచాయతీ పరిధిలో గల తూర్పు తండా,దుబ్బతండా, దేవునిగుట్ట తండా, లకావత్ తూర్పుతండా గ్రామాల్లో క్లస్టర్ ఇన్‌చార్జి మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బస్వ మల్లేశం పర్యవేక్షణలో శుక్రవారం బూత్‌స్థాయి కమిటీలు వేశారు. ఈకార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ రాంసింగ్, మండలపార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి, కొడకండ్ల మార్కెట్ వైస్‌చైర్మన్ అనంతోజు క్రిష్ణమూర్తి, మండల అధికార ప్రతినిధి సుడిగెల హనుమంతు, వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, సర్పంచ్, ఉపసర్పంచ్‌లు, యువజననాయకులు పాల్గొన్నారు.




# బిఆర్ఎస్ గెలుపు కోసం వార్డుల్లో ప్రచారం

భూపాలపల్లి ప్రతినిధి, అక్టోబర్27, ప్రభాతవార్త

భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని పలు వార్డులలో ఆ వార్డులకు చెందిన కౌన్సిలర్‌లు బిఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ శుక్రవారం ప్రచారం నిర్వహించారు. 23వ వార్డులో కౌన్సిలర్ మేకల రజిత మల్లేష్, నాయకులు పెసరు నాగరాజు, పైడిపల్లి రమ, సిరికొండ పద్మ, బోగ నవీన్, గుంతకాల సుమంత్, ఆకుల శ్రీకాంత్, చిలుకల పద్మ, పెనుగొండ రాములు, పైడిపల్లి కోమురయ్య తదితరులు పాల్గొన్నారు. 19వ వార్డులో బిఆర్ఎస్ నాయకులు గుమ్మడి భాగ్యలక్ష్మి, చిన్నాల ప్రవీణ్, కొటం దేవ తదితరులు పాల్గొన్నారు. 2వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించగా కౌన్సిలర్ ఆకుదారి మమతరాయమల్లు , పలువురు నాయకులు పాల్గొన్నారు. 20వ వార్డు అధ్యక్షులు రడపాక రమేష్, మాజీ ఎంపిపి శేషావెంకన్న, ఆలయ కమిటీ డైరెక్టర్ గద్దం రాజు, శ్రీకాంత్‌పటేల్ తదితరులు పాల్గొన్నారు.



## ఈనెల 29న టీబీజీకేఎస్ సమావేశం

భూపాలపల్లి ప్రతినిధి, అక్టోబర్27, ప్రభాతవార్త

తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం భూపాలపల్లి బ్రాంచీ కమిటీ సమావేశం ఈనెల 29న నిర్వహించనున్నట్లు యూనియన్ అధికార ప్రతినిధి దేవరకొండ మధు తెలిపారు. పట్టణంలోని బ్రాంచీ కార్యాలయంలో ఆదివారం ఉదయం 10 గంటలకు నిర్వహించే బ్రాంచీ కమిటీ సమావేశంకు సెంట్రల్ కమిటీ, బ్రాంచీ, మైన్స్, సేఫ్టీ, టెంపుల్ కమిటీ నాయకులు హాజరు కావాలని కోరారు. ఈ సమావేశంకు బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ బడితెల సమ్మయ్య అధ్యక్షతన నిర్వహిస్తుండగా ముఖ్య అతిధిగా భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి, టీబీజీకేఎస్ కేంద్ర కమిటీ నాయకులు హాజరు అవుతున్నందున అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

## కేటికే 5వ గనిలో భద్రత పక్షోత్సవాలు

భూపాలపల్లి ప్రతినిధి, అక్టోబర్27, ప్రభాతవార్త



సింగరేణి 54వ వార్షిక భద్రత పక్షోత్సవాలను పురస్కరించుకొని భూపాలపల్లి ఏరియాలోని కేటికే 5వ గనిలో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిధిగా తనిఖీ బృందం కన్వీనర్ కేజీ తివారి, సభ్యులు ఎం కనకయ్య, మురళీధర్‌రాజు, టి సత్యనారాయణ, జీఎల్ రాజు, నీలేష్, మహేంద్ర, ఎస్ శ్రీనివాస్, టి రాజన్న, రాజునాయక్, సంతోష్‌కుమార్‌లు హాజరై తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కన్వీనర్ మాట్లాడుతూ గనులలో ప్రమాదాల సంఖ్య గణనీయంగా పెరుగుతున్నాయని, వాటి నివారణకు రక్షణ సూత్రాలు కవచంలా పనిచేస్తాయని తెలిపారు. ఈ మధ్య కాలంలో హెల్మెట్ ధరించనందున ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జీఎం సేఫ్టీ సాంబయ్య, భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు, ఏజంట్ జింగిలి రాజశేఖర్, గని మేనేజర్ జాకీర్‌హుస్సేన్, సేఫ్టీ ఆఫీసర్ రావూరి చంద్రశేఖర్, వెల్ఫేర్ ఆఫీసర్ సందీప్‌కుమార్, పిట్ ఇంజనీర్ కల్తీ రమేష్, సర్వే ఆఫీసర్ శైలేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## టీబీజీకేఎస్‌కు సీనియర్ నేత ఆగయ్య రాజీనామా

భూపాలపల్లి ప్రతినిధి, అక్టోబర్27, ప్రభాతవార్త



సింగరేణిలో బిఆర్ఎస్ అనుబంధ తెలంగాణ బొగ్గు గనికార్మిక సంఘం కేంద్ర కమిటీ నాయకులు, ఉద్యమ కారుడు ఏబూసి ఆగయ్య ఆ సంఘంకు రాజీనామా చేస్తున్నట్లు శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. 2001లో కేసిఆర్ సమక్షంలో తెరాసలో చేరిన ఆగయ్య టీబీజీకేఎస్ ఆవిర్భావం నుండి ముఖ్య నాయ కుడుగా పనిచేస్తున్నాడు. కేంద్ర కమిటీ కార్యదర్శిగా, 8 మెన్ కమిటీ మెంబర్‌గా, చర్చల ప్రతినిధిగా పనిచేశాడు. తెలంగాణ ఉద్యమ సమయంలో సింగరేణి జేఏసి చైర్మన్‌గా పనిచేసిన ఆగయ్య అనేక కేసుల పాలయ్యాడు. రెండు సంవత్సరాల పాటు సింగరేణిలో ఉద్యోగం నుండి తొలగించబడ్డాడు. యూనియన్ అగ్ర నాయకుల వైఖరికి నిరసనగా టీబీజీకేఎస్‌కు రాజీనామా చేస్తున్నట్లు ఏబూసి ఆగయ్య ప్రకటించారు.

## ప్రజల ఆశీర్వాదమే శ్రీరామ రక్ష

**- పశ్చిమాన గులాబి జెండా ఎగురవేస్తాం**

**- ఇంటింటి ప్రచారంలో చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్**

ప్రభాతవార్త్రప్రతినిధి- హన్మకొండ:



వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని 9, 10 డివిజన్లలోని పలు కాలనీల్లో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయిపల్లి వినోద్‌కుమార్‌తో కలిసి ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్‌తో కలిసి ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడపగడపకు ప్రతి ఇంటికి కేసిఆర్ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని, లబ్ధిదారులే లక్ష మెజారిటీతో గెలిపిస్తారనే ధీమాను వ్యక్తం చేశారు. సబ్బండ వర్గాల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టినటువంటి ఘనత సీఎం కేసిఆర్‌కు దక్కుతుందన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమం అదే మా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో సుమారు 5000 కోట్లతో పలు అభివృద్ధి పనులను చేయడం జరిగిందని తెలిపారు. ఈ చారిత్రాత్మక ఓరుగల్లు నగరంలో ఒక వైపు సంక్షేమం మరొక వైపు అభివృద్ధే ధ్యేయంగా నిరంతరం ప్రజల మధ్యలో ఉండి ప్రజల సమస్యలు తెలుసుకొని ప్రజల కోసం పాటుపడుతున్నానని అన్నారు. ఆ ప్రజలే మరొకసారి భారీ మెజారిటీ దిశగా గెలిపించేందుకు వారి యొక్క దీవెనలు ఇస్తున్నారనీ ఈ ప్రజా ఆశీర్వద దీవెన కార్యక్రమంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ సుందర్రాజు యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్‌ఖాన్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ జనార్దన్‌గౌడ్, మైనారిటీ కమిషన్ మెంబర్ దర్శన్‌సింగ్, స్థానిక కార్పొరేటర్ చీకటి శారద ఆనందం, డివిజన్ ఇంచార్జి నజీర్, సీనియర్ నాయకులు పులి రజనీకాంత్, ఖలీల్‌తో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మల్లెల మడుగు వద్ద రోడ్డు ప్రమాదం

**-ఇద్దరు యువకులు మృతి**

అశ్వాపురం ప్రభాతవార్త:

మండల పరిధిలోని మల్లెల మడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముందు మొండికుంట నుండి సారపాక వెళ్లే ప్రధాన రహదారిపై శుక్రవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో మొండికుంటకు చెందిన ఇద్దరు యువకులు మృతి చెందారు. ప్రత్యేక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం మొండికుంటకు చెందిన మీసేవ నిర్వాహకులు, మన పత్రిక విలేకరి కందిమల్ల శ్రీధర్ రెడ్డి(35), కేటీపీఎస్‌లో ఉద్యోగం చేస్తున్న ఎడ్ల సంతోష్ రెడ్డి(26) మోటార్ సైకిల్‌పై మొండికుంట నుండి భద్రాచలం వెళ్తుండగా పాఠశాల ముందు లైట్‌లు లేకుండా వేగంగా వచ్చి ట్రాక్టర్ ఢీ కొనడంతో ఎడ్ల సంతోష్ రెడ్డి అక్కడికక్కడే మృతి చెందగా, శ్రీధర్ రెడ్డిని 108లో భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స ప్రారంభిస్తుండగా మృతి చెందాడు. ఎడ్ల సంతోష్‌రెడ్డికి నవంబర్ 1వ తేదీన వివాహం ఉన్నందున నూతన దుస్తులు కొనడానికి భద్రాచలం వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది.

## కబ్జా చేశానని నిరూపిస్తే రాజకీయాలు వదిలేస్తా

**-నాయిని రాజేందర్‌రెడ్డి**

ప్రభాతవార్త- సుబేదారి(హన్మకొండ):



కబ్జా చేశానని నిరూపిస్తే రాజకీయాలు వదిలేస్తానని భద్రకాళి దేవాయలం వద్దకు కుటుంబ సభ్యులతో వాస్తానని వినయ్ భాస్కర్ కూడా కుటుంబ సభ్యులతో వచ్చి ప్రమాణం చేయాలని కాంగ్రెస్ పార్టీ హన్మకొండ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే అభ్యర్థి నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 37 సంవత్సరాల రాజకీయాల జీవితంలో మొదటిసారి అవకాశం రాభోతుందంటే ఏనాడు ఒక్క తప్పు చేయలేదు అవకాశం వస్తుంటే నిజస్వరూపాలు బయపటుడుతున్నాయని అన్నారు. రాజకీయాల మీద విరక్తి చెందేలా కుట్రలు చేస్తున్నారన్నారు. వినయ్‌భాస్కర్ ఎన్ని కేసులు మోపినా నిలదొక్కుకున్న రాజేందర్‌రెడ్డి అమ్ముడు పోతాడు అని తప్పుడు ప్రచారం చేస్తున్నాడన్నారు. కబ్జా చేశానని నిరూపిస్తే రాజకీయాలు వదిలేస్తానన్నారు. డబ్బులు తీసుకున్నట్లు ఇతర పార్టీలకు అమ్ముడు పోయానని నిరూపిస్తే ముక్కు నేలకు రాస్తానని అన్నారు. నువ్వు మగవాడివి అయితే నిరూపించూ లేకుంటే నీవు ఎన్ని కబ్జాలు చేశావో నేను నిరూపిస్తా అని మనిషి పుట్టుక పుడితే అక్కడికి వచ్చి నిరూపించాలన్నారు. నాపై మర్డర్ కేసు పెట్టి నన్ను నా కుటుంబాన్ని రెండు నెలలు చాలా ఇబ్బందులు పెట్టారు అన్నారు. ప్రతిపక్షాల గొంతు నొక్కుతూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. 2014లోనే చెడ్డిగ్యాంగ్ తరహాలోనే రాష్ట్రానికి వచ్చారు. మాదాంట్లో కొంత మంది దుర్మార్గులు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. మళ్లీ అమ్ముడు పోతాడంటూ సెల్ ఫోన్‌లో మావాళ్లే కొంత మంది సందేశాలు పంపిస్తున్నారు. స్లమ్ ఏరియాలను ఎంచుకొని రెండు, మూడు వేలు పంచి గెలుద్దామని అనుకుంటున్నారు. మేదావులు కలిసి వచ్చి ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. నా ఆస్తులు మీ ముందు ఉంచుతాను, నా డాక్యుమెంట్లు అన్ని మీ ముందు ఉంచుతాను అని అన్నారు. యూనివర్సిటి గేటు ఎదుట చెప్పుల దండ కట్టి కూర్చుంటా.. యూనివర్సిటి ప్రొఫేసర్లు విద్యార్థులతో చర్చించి ఎవరు కబ్జా చేశారో అక్కడే తెలుసుకుందాం నాపై తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేస్తానని అన్నారు. గత ఎన్నికల్లో రేవూరి ప్రకాష్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా ఖర్చుల కోసం కొంత భాగం ఇచ్చారన్నారు. రాఘవ రెడ్డి 30 సంవత్సరాల నుంచి నాకు పరిచయమన్నారు. రెండు చేతులు జోడించి అడిగా నాకు సమకరించమని ఆయన కూడా ఎవరికి టికెట్ వచ్చినా కూడా గెలిపించుకుంటాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, పోతుల శ్రీమాన్, టీపిసిసి ఎస్‌సి డిపార్టుమెంట్ కోఆర్డినేటర్ ఎంపి ఆనంద్, జిల్లా మైనార్టీ సెల్ చైర్మన్ మీర్జా అజీజుల్లా బేగ్, జిల్లా ఐఎన్‌టియూసి చైర్మన్ కూర వెంకట్, జిల్లా మహిళాకాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, జిల్లా ఎస్‌సి డిపార్టుమెంట్ డా.పి.రామకృష్ణ, జిల్లా ఓబీసీ డిపార్టుమెంట్ చైర్మన్ బొమ్మతి విక్రమ్, జిల్లా యువజ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అలువాల కార్తిక్, ఎస్ఎస్‌యూఐ అధ్యక్షుడు పల్లకొండ సతీష్, జిల్లా డాక్టర్ల సెల్ అధ్యక్షుడు డా.శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్యానాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి



కురవి, అక్టోబర్27, ప్రభాతవార్త

డోర్నకల్ నియోజకవర్గంలో అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే రెడ్యానాయక్‌ను మరోసారి ఓట్లు వేసి గెలిపించాలని బిఆర్ఎస్ నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి కోరారు. శుక్రవారం మండలంలోని లింగ్యాతండాలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని తండాలకు రోడ్ల సౌకర్యం కల్పించారన్నారు. నియోజకవర్గ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ సేవచేస్తున్న రెడ్యానాయక్‌ను ప్రజలు రాబోయే ఎన్నికల్లో ఆదరించాలన్నారు. ఆయన వెంట తోట లాలయ్య, ముండ్ల రమేష్, రాష్ట్ర యూత్ నాయకులు గుగులోతు రవినాయక్, సర్పంచ్ రవి, గ్రామపార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్, ఉపసర్పంచ్ ప్రసాద్, రపెల, వెంకన్న, రామకృష్ణ, యుగేందర్, జగిత్య, పండరి, రఘు, సుమన్, వెంకన్న, సునిల్ తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా శ్రీవేటవేంకటేశ్వరస్వామి బ్రహోత్సవాలు





గార్ల, అక్టోబర్27 ప్రభాతవార్త:

గార్ల మర్రిగూడెం సమీపాన స్వయంభూ పుణ్యక్షేత్రం శ్రీపురము, శ్రీపురముగా పిలవబడుతున్న దేవస్థానంలో పాంచరాత్ర ఆగమశాస్త్ర ప్రకారం వైభవంగా జరగబోయే బ్రహ్మోత్సవాలకు శ్రీవేంకటేశ్వరస్వామి పెళ్ళికుమారుడిగా ముస్తాబై గార్లనుండి శుక్రవారం సాయంత్రం వైభవంగా అలంకరించిన రథంలో హట్టహాసంగా బయలుదేరాడు. గురువారం స్థానిక పాఖాల యేటి నుండి దేవాదాయ ధర్మదాయశాఖ కార్యనిర్వహణ అధికారి ణి నందనం కవిత, ఆలయచైర్మన్ బాణోత్ అమర్‌చంద్, కమిటిసభ్యులు, సర్పంచ్ అజ్మీరబన్సిలాల్, వేదపండితులు, ప్రముఖులు తీసుకొచ్చిన గంగాజల కలశతీర్థంను మంత్రోత్సరణాలతో శ్రీదేవి, భూదేవి, గోదాసమేత శ్రీవేవెంటేశ్వర స్వామివారికి తిరుమంజనసేవ(అభిషేకం) జరిపించారు. శుక్రవారం సాయంత్రం నుండి ప్రారంభమైన బ్రహ్మోత్సవాలకు గార్లలోని స్వామివారి ఆలయలంలో స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించి, పూలమాలలతో అలంకరణతో పెళ్ళికుమారుడుగా ముస్తాబై అట్టహాసంగా పూలమాలలతో అలంకరించిన రథంపై కళ్యాణానికి మేళతాళాలతో వేదమంత్రాల నడుమ ఘనంగా బయలుదేరు రథాన్ని ఎండోమెంట్ అధికారిణి నందనం కవిత, ఆలయచైర్మన్ బాణోత్ అమర్‌చంద్, సభ్యులు, బూడిద రాణి, మేకల వెంకటేశ్వర్లు, మల్లం నరీక్షన్ నరేందర్, మేజర్ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్ పాలకాయలు కొట్టి స్వామివారికి హారతుల అందించి ప్రారంభించారు. . స్థానిక పురవీధుల గుండా భక్తమండలి, మహిళలు కోలాటాలతో ఉత్సవ విగ్రహాలను రథంపై ఊరేగింపుగా ప్రదర్శిస్తుండగా ప్రతి ఇంటి నుండి స్వామివారికి పాలకాయలు కొట్టి హారతులు అందించారు. ఎస్సై బాణోత్ వెంకన్న పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి పర్యవేక్షించగా ఉత్సవవిగ్రహాలు మర్రిగూడెం చేరుకున్నారు. రాత్రి 8.05గం.లకు స్వస్తివాచనము, విష్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనం, రక్షాబంధన్, రుత్విగ్వరణం, అంకురారోహణం వంటి ప్రత్యేక పూజలు నిర్వహించబడును. 28న శనివారం మధ్యాహ్నాం 12.15గం.లకు శ్రీదేవి, భూదేవి, సమేత వేటవెంకటేశ్వర స్వామివారి తిరుకళ్యాణోత్సవానికి భక్తులు అధికసంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని తిలకించి స్వామి వారి కృపకు ప్రాప్తులు కాగలరని దేవాదాయశాఖ కార్యనిర్వహణ అధికారిణి, ఆలయ కమిటి కోరారు. ఈకార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణ అధికారిణి నందనం కవిత, దేవస్థాన ఆలయచైర్మన్ బాణోత్ అమర్‌చంద్, ఉపాధ్యక్షులు బూడిదరాణి, ప్రధాన కార్యదర్శి మాళోత్ రమేష్, కార్యవర్గసభ్యులు మేకల వెంకటేశ్వర్లు, మల్లం పరీక్షన్ నరేందర్, సర్పంచులు అజ్మీర బన్సిలాల్, టిటిడి ధర్మప్రచార మండలి సభ్యులు మాళోత్ రాములునాయక్, పుల్లఖండం రమేష్‌బాబు, పర్చూరి కుటుంబరావు, వేమిశెట్టి శ్రీనివాస్ కవిత, శ్రీనివాస్‌గుప్తా, కనఖశేఖరం, అర్చకులు రామాయణం రామాచార్యులు, యాదగిరిస్వామి, రమేష్‌స్వామి, సత్యనారాయణస్వామి, భక్తులు మాళోత్ మాణిక్యమ్మ, కంఠంలక్ష్మి, వాణి, కోళాట భక్తజన మండలి తదితరులున్నారు.

## ఎన్నికల నిర్వహణపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి




మరిపెడ, అక్టోబర్27, ప్రభాతవార్త

త్వరలో జరుగనున్న ఎన్నికల్లో సెక్టోరియల్ అధికారులకు ఎన్నికల నిర్వహణపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని తొర్రూరు ఆర్డీవో నర్సింహారావు అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని తహశీల్దారు కార్యాలయంలో డోర్నకల్ నియోజకవర్గంలోని సెక్టోరియల్ అధికారులకు ఎన్నికల నిర్వహణపై దిశాదినిర్ధేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నామినేషన్ దాఖలు ప్రక్రియ, స్క్రూట్నీ, ఉపసంహరణ, గుర్తుల కేటాయింపుపై రిటర్నింగ్ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా మౌళిక వసతులు కల్పించాలని అన్నారు. త్రాగునీరు, విద్యుత్ సౌకర్యాలను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. బిఎల్‌ఓల సహకారంతో ఎన్నికలు సజావుగా జరిగేందుకు కృషిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు సైదులు, ఆర్డివో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

## కేసిఆర్ పాలనకు చరమగీతం పాడాలి



కురవి, అక్టోబర్27, ప్రభాతవార్త

రాష్ట్రంలో నియంతృత్వ పాలన సాగిస్తున్న సిఎం కేసిఆర్‌కు చరమగీతం పాడాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మండలకేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సచివాలయానికి రాకుండా ఏకపక్ష విధానాలతో కుటుంబమే అధికార కేంద్రంగా ఫామ్‌హౌస్ సిఎంగా పాలన సాగిస్తూ ప్రజల హక్కులను కాలరాస్తూ, కార్మికవర్గ పోరాటాలను అణిచివేస్తూ ప్రజలను మభ్యపెట్టే విధానాలు ఎల్లకాలం సాగవన్నారు. పేదలు గుడిసెలు వేసుకున్న స్థలాలకు హక్కుపత్రాలు సాదించే వరకు సిపిఐ పోరాడుతూనె ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి కరణం రాజన్న, పొగుల శ్రీనివాస్‌గౌడ్, కన్నె వెంకన్న, గుట్టయ్య, ధైద నితిన్, వీరన్న, ఉమ, హేమలత, అచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రైతు వ్యతిరేకి కాంగ్రెస్



కురవి, అక్టోబర్27, ప్రభాతవార్త

రాష్ట్రంలో రైతులకు రైతుబంధు ఇవ్వొదని ఎన్నికల కమీషన్‌కు కాంగ్రెస్ పార్టీ నాయకులు పిర్యాదు చేసిన రైతు వ్యతిరేకి కాంగ్రెస్ పార్టీ అని బిఆర్ మండల నాయకులు బుచ్చిరెడ్డి అన్నారు. రైతుబంధు ఆపాలన్న కాంగ్రెస్ వైఖరిని నిరసిస్తూ శుక్రవారం మండలకేంద్రంలో ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అమలుకాని హామిలు ఇచ్చి ప్రజలను మోసం చేయాలని చూస్తుందన్నారు. ప్రజలు ఎవరి మాటలు నమ్మొద్దని రాష్టంలో జరిగిన అభివృద్ధిని చూసి ఓటేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తోట లాలయ్య, నాగిరెడ్డి, గార్లపాటి వెంకట్‌రెడ్డి, విజయ్, మల్లయ్య, భద్రయ్య, రవినాయక్, రాంచంద్రయ్య, బోజ్జనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌కు ఉద్యమకారుడు రాజీనామా

ఇల్లందు,అర్బన్ ఆక్టోబర్27, ప్రబాతవార్త:

తెలంగాణ ఉద్యమకారుడు పట్టణ బిఆర్ఎస్ పార్టీ కమిటీ సభ్యుడు హరగోపాల్ శర్మ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు శుక్రవారం ఒ ప్రకటనలోపేర్కొన్నారు.తెలంగాణ ఆకాంక్షలకు వ్యతిరేకంగ పాలన సాగుతుందని, ఉద్యమకారులకు ఆన్యాయం జరుగుతుందని, ఉద్యమకారలకు అనేక అవమానాలు జరుగుతున్న పట్టించికునే నాయకులే కరవైయ్యారని తాను మనస్థాపానికి గురై పార్టీకి రాజీనామ చేస్తున్నట్లు తెలిపారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## బిజెపిలోకి భారీ చేరికలు



ప్రభాతవార్త ప్రతినిధి, మహబూబాబాద్

మానుకోట నియోజకవర్గంలోని గూడూరు మండలానికి చెందిన అనేకమంది ప్రజాప్రతినిధులు ఆయా పార్టీలకు రాజీనామలు చేసి శుక్రవారం సూర్యాపేట జిల్లాలో నిర్వహించిన జనగర్జన సభలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా సమక్షంలో వీరంతా చేరారు. వీరందరికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. దేశ ప్రధాని నరేంద్రమోడి చేపడుతున్న ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై చేరామని చెప్పారు. మహబూబాబాద్ నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యేగా పోటీచేస్తున్న హుస్సేన్‌నాయక్ గెలుపు కోసం తాము తీవ్రంగా కృషిచేస్తామని స్పష్టం చేశారు. బిజెపిలో చేరిన వారిలో గూడూరు మండలానికి చెందిన మాజీ జెడ్పిటిసి నాయిని ధర్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సతీష్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి చెవిటి ఎల్లయ్య, నాయక్‌పల్లి సర్పంచ్ ధర్మేశ్‌రెడ్డి, కోల్లాపూర్‌సర్పంచ్ సుధాకర్‌రావు, అప్పరాజుపల్లి సర్పంచ్ విజయశ్రీ, ధామరవంచ సర్పంచ్ కొమ్మాలు, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు బొడ రాజారావు, మల్లయ్య, వెంకన్న, మానుకోట మండల పట్టణ అధ్యక్షుడు అశోక్, ఉపసర్పంచ్ మధునాయక్, బిక్కునాయక్, దాసరి శ్రీనివాస్‌తోపాటు ఇతర ముఖ్య నేతలు చేరారు.

## రైతుబంధు నిలిపివేయాలని ఫిర్యాదు చేయడం కాంగ్రెస్‌కు సిగ్గుచేటు



మరిపెడ, అక్టోబర్27, ప్రభాతవార్త

గత 8సంవత్సరాలుగా రైతులకు అందజేస్తున్న రైతుబంధు పథకాన్ని నిలిపివేయాలని కాంగ్రెస్ నాయకులు కేంద్ర ఎన్నికల కమీషనర్‌ను కోరడం సిగ్గుచేటని మండల రైతులు శుక్రవారం మున్సిపాలిటి కేంద్రంలోని ప్రధాన రహదారిపై గంటపాటు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. రైతులకు ప్రతి ఏటా ఇచ్చే రైతుబంధు ఇవ్వొద్దని పిసిసి మాజీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఎన్నికల కమీషనర్‌కు పిర్యాదు చేయడం పట్ల కాంగ్రెస్ పార్టీకి రైతులపై ఎంత శ్రద్ధఉందో తెలుస్తుందన్నారు. తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులకు రైతుభీమా, రైతుబంధు, 24గంటల కరెంట్ లాంటి సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టిందన్నారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తే ఇవన్ని నిలిపివేస్తారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల రైతులు ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, ఉప్పల నాగేశ్వర్‌రావు, కిషన్‌నాయక్, గణేష్, వెంకటేశ్వర్లు, కోటేష్, శ్రీనివాస్, బాలాజీనాయక్, లతీఫ్, వస్రాంనాయక్, రాందాస్, రెడ్యా, ఉప్పలయ్య, ఇద్దయ్య, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఆశీర్వాద సభకు తరలిన ప్రజలు

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్27, ప్రభాతవార్త

మహబూబాబాద్ జిల్లాకేంద్రంలో శుక్రవారం బిఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభకు జిల్లాలోని పలు గ్రామాల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. సిఎం కేసిఆర్ ఈ సభకు హాజరవుతున్నందున గ్రామాల నుండి ప్రజలు అత్యధికంగా పాల్గొన్నారు. ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు, సర్పంచ్‌లు సిఎం సభకు ప్రజలను తరలించారు.

# నేడు వైభవంగా జరుగనున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీవేటవేంకటేశ్వరుని కళ్యాణం

గార్ల అక్టోబర్27 ప్రభాతవార్త:
గార్ల మర్రిగూడెం సమీపాన తిరుమల తిరుపతి ఏడుకొండల నుండి స్వయానా వేటమార్గాన వచ్చి స్వయంభూగా వెలసిన శ్రీవేటవెంకటేశ్వరుని స్వయంభూ పుణ్యక్షేత్రం శ్రీపురము శ్రీనిలయంగా పిలవబడుతున్న దేవస్థానంలో శుద్ధ పౌర్ణమి శనివారం మద్యాహ్నం 12.15గం.లకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేట వేంకటేశ్వరస్వామి తిరుకళ్యాణం వైభవంగా నిర్వహించుటకు ఏర్పాటు పూర్తి చేసినట్లు దేవస్థానం కార్యనిర్వహణ అధికారిణి నందనం కవిత, ఆలయ చైర్మన్ బాణోత్ అమర్‌చంద్ శుక్రవారం తెలిపారు. గార్లమండల పరిధిలోని మర్రిగూడెం సమీపంలో వెలసిన శ్రీవేట వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం శుద్ధపౌర్ణమి ఉదయం 6గం.లకు ప్రాబోదకి, 7గం.లకు నిత్యహవనము, ద్వజాప్రతిష్టాదులు, 9గం.లకు ద్వజారోహణము, గరుధబలి, 10గం.లకు



భేరితాడనము, దేవతాహ్వానము వంటి పూజాకార్యక్రమాలు నిర్వహించబడును. శ్రీదేవి, భూదేవి సమేత వేటవేంకటేశ్వర స్వామి ఉత్సవవిగ్రహాలను పూలమాలలతో అలంకరించిన సుందరమూర్తులను ప్రత్యేక రథంపై మంత్రోత్సరణ, మేళతాళాలతో ఊరేగింపుగా తీసుకవచ్చి ఆలయం ఆవరణంలోని కళ్యాణ మండపంలో నింపుకొని పూజలు నిర్వహిస్తారు. అనాదిగా వస్తున్న ఆనవాయితీ ప్రతీయేటా లాగే ఈయేడాది కూడ మానుకోట జిల్లా డోర్నకల్ మండలం అమ్మపాలెం గ్రామం వాస్తవ్యులు మల్లంవారి వంశీకులు మల్లం వెంకటనారాయణ కమల దంపతులు అమ్మపాలెం గ్రామం తరుపున పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించుకోనున్నారు. మల్లం వంశీకులు, సర్పంచ్‌లు, ఆలయకమిటి సభ్యులు, ప్రముఖులు స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించి పీటల మీద కూర్చోని కళ్యాణం జరిపించడం ఆనవాయితీ. వంశపారంపర్య అర్చకులు వేదమంత్రోత్సరణ, మేళతాళాలు, సన్నాయిల నడుమ శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేటవెంకటేశ్వరుని కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. ఈకళ్యాణానికి భక్తులు అధికసంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని తిలకించి స్వామి వారి కృపకు ప్రాప్తులు కాగలరని దేవాదాయశాఖ, ఆలయకమిటి, అర్చకులు, కోరుతున్నారు.




# కేసిఆర్ సభకు తరలిన పార్టీశ్రేణులు

ఇనుగుర్తి,అక్టోబర్ 27,ప్రభాతవార్త



జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి కేసిఅర్ ప్రజా అశీర్వాధ సభకు మండలంలోని వివిద గ్రామాల నుండి పార్టీ ప్రజాప్రతినిధులు,పార్టీ శ్రేణులు కదిలివెళ్ళారు.ఈ సందర్భంగా మండలంలోని చిన్ననాగారం గ్రామానికి చెందిన యూత్ నాయకులు బండారి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ...రాబోవు ఎన్నికల్లో మానుకోట ఎమ్మెల్యేగా బానోతు శంకర్‌నాయక్,మూడోసారి ముఖ్యమంత్రిగా కేసిఅర్‌ను అధిక మేజారిటీతో గెలిపించుకోవడానికి శామశక్తులా కృషిచేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో రైతు కోఆర్టీనేటర్ బైరు కోంరయ్య,గ్రామపార్టీ అధ్యక్షులు ఓడపల్లి సందీఫ్,గ్రామ యూత్ అధ్యక్షులు ఉడుత అనీల్,బైరు వినయ్,నాయిని మల్లయ్య,సతీష్,శ్రీను,నాగరాజు,నరేష్‌లతోపాటు పలువురు ఉన్నారు.

# బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షునిగా బిక్కుమళ్ల

ములకలపల్లి, అక్టోబర్ 27 ప్రభాతవార్త :
ములకలపల్లి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో ములకలపల్లి బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షునిగా బిక్కుమళ్ల సుధాకర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బిక్కుమళ్లకు నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బిక్కుమళ్ల మాట్లాడుతూ గ్రామశాఖ అధ్యక్షునిగా తనను ఎన్నుకోవడంతో బాధ్యత మరింత పెరిగిందని, కార్యకర్తలకు అండగా ఉంటూ బీఆర్ఎస్ బలోపేతానికి కృషిచేస్తానన్నారు. తనను ఎన్నుకున్న వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. శెనగపాటి సీతారాములు, పుష్పాల చందర్‌రావు, కొండవీటి రాజారావు, బండి కొమరయ్య, గోలి రమణ, కిట్టు, కొట్టే శేషు, పుష్పాల సాయి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థిని ఉష చదువుకు ఆర్థికసాయం

ములకలపల్లి, అక్టోబర్ 27 ప్రభాతవార్త :
ములకలపల్లి మండలం అన్నారం గ్రామానికి చెందిన ఉష ఢిల్లీ పాండిచ్చేరి సెంట్రల్ యూనివర్సిటీలో ఎంఏ ద్వితీయ సంవత్సరం చదువుతుంది. అయితే సెమిస్టర్ ఫీజు, హాస్టల్ మెస్ బిల్లు చెల్లించే పరిస్థితి లేకపోవడంతో లయన్స్‌క్లబ్ ఆఫ్ పాల్వంచ గోల్డెన్ స్పాన్సర్స్‌ను ఆశ్రయించడంతో రూ.5వేలు చదువు నిమిత్తం ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ రాజమోహన్, టీచర్ కట్టా నవీన్, ఆరుద్ర సత్యనారాయణ, చాట్ల శ్రీనివాసరావు, పుట్టా నాగేశ్వరరావు, ఆరెం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# ఏఐవైఎఫ్ 2వ రాష్ట్ర మహాసభలు జయప్రదంచేయండి

ములకలపల్లి, అక్టోబర్ 27 ప్రభాతవార్త:




అఖిలభారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) రాష్ట్ర రెండవ మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి షేక్ నాగుల్‌మీరా, జిల్లా నాయకులు అనుముల సాయి శుక్రవారం పిలుపునిచ్చారు. ఈ మేరకు ములకలపల్లిలోని సీపీఐ కార్యాలయంలో వాల్‌పోస్టర్లు ఆవిష్కరించి మాట్లాడుతూ 29, 30 తేదీల్లో హైదరాబాద్‌లో జరగనున్న ఏఐవైఎఫ్ రాష్ట్ర రెండవ మహాసభలకు యువకులు పెద్ద ఎత్తున హాజరుకావాలని పిలుపునిచ్చారు. విద్య, వైద్యం, ఉపాధి హక్కుల సాధన కోసం ఏఐవైఎఫ్ నిరంతర పోరాటం చేస్తుందని, పాలకుల వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు ఈ సభలు చేపట్టడం జరిగిందని విద్యార్థులు, యువజనులు వేలాదిగా సభకు తరలివచ్చి పోరాటంలో పాలు పంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు నరాటి రమేష్, అఖిల్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# జలగం సేవలు మరువలేనివి

పెద్దవంగర, అక్టోబర్ 27, ప్రభాతవార్త



మండలంలోని చిన్నవంగర గ్రామ సర్పంచ్ భర్త జలగం ఉప్పలయ్య సేవలు మరువలేనివని ఆయన సతీమణి, గ్రామ సర్పంచ్ జలగం లక్ష్మి అన్నారు. శుక్రవారం ఉప్పలయ్య 12వ వర్ధంతి సందర్భంగా బిఆర్ఎస్ మండల ఇంచార్జ్ ఎర్రబెల్లి గోపాల్‌రావు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ లక్ష్మి మాట్లాడుతూ.. తన భర్త చిన్నవంగర గ్రామ ప్రజలకు ఎనలేని సేవలు చేశారన్నారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా తన సొంత కష్టంలా భావించి వారి సమస్యలు పరిష్కరించే వారని గుర్తచేశారు. తాను, తన కుమారుడు జలగం శేఖర్ ఎల్లప్పుడు ప్రజలకు సేవ చేస్తూనే ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, నాయకులు పాకనాటి సునిల్‌రెడ్డి, సోమారెడ్డి, శ్రీరామ్ సంజయ్, కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పాలకుర్తిలో బిజెపి జెండా ఎగురడం ఖాయం

పెద్దవంగర, అక్టోబర్ 27, ప్రభాతవార్త



రాబోయే ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గంలో బిజెపి జెండా ఎగురడం ఖాయం అని బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి లేగ రామ్మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఇంటింటికి బిజెపి గడపగడపకు రామ్మోహన్‌రెడ్డి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ప్రజలను ఎన్ని ప్రలోభాలకు గురిచేసినా ప్రజలు నమ్మరన్నారు. రాష్ట్రంలో జరిగిన ప్రతి అభివృద్ధి కార్యక్రమానికి కేంద్రం నుండి నిధులు వచ్చాయన్నారు. పాలకుర్తిలో దయాకర్‌రావు చేసిందేమి లేదని కేవలం సిసిరోడ్లు వేశారని అవి కూడా కేంద్రం నిధులతోనే అని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. రాబోయే ఎన్నికల్లో బిజెపి పార్టీకి అండగా ఉండి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో రంగు రాము, బొమ్మెరబోయిన సుధాకర్, సాయిని ఝాన్సీరవి, మోడపెల్లి సోమన్న, శ్రీమాన్, పల్లె కుమార్, కోటేశ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు పామాయిల్ సాగుపై అవగాహన కల్పించాలి

## - జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల



కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 27 - ప్రభాతవార్త:
సంప్రదాయ పంటల సాగును విడనాడి రైతులు పామాయిల్ సాగు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల ఉద్యాన, వ్యవసాయ అధికారులను ఆదేశించారు. శునరకవారం ఐడీవోసీ కార్యాలయం సమావేశ మందిరంలో పామాయిల్ లక్ష్యం మేర సాగు చేపట్టేందుకు ఉద్యాన, వ్యవసాయ, గోద్రేజ్, ఆయిల్‌ఫెడ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... అక్టోబర్ మాసం వరకు 8400 మొక్కలు నాటాల్సి ఉండగా 7147 మొక్కలు నాటామని, మిగిలిన 1253 మొక్కలు ఈ నెలాఖరు వరకు నాటే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. రైతులు ఆయిల్‌ఫామ్ పంట సాగు చేపట్టే విధంగా క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి సన్నద్దం చేయాలని అన్నారు. పామాయిల్ పంటసాగులో అంతరపంటల సాగు చేపట్టేందుకు అవకాశం ఉన్నందున పామాయిల్ సాగు చేపట్టే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. లక్ష్యసాధనలో నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తప్పవని, రానున్న నెల రోజుల్లో ప్రగతి పరిశీలన తదుపరి బదిలీ ప్రక్రియ చేపడతామన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ అధికారి అభిమన్యుడు, ఉద్యాన అధికారి జినుగు మరియన్న, వ్యవసాయ ఉద్యాన అధికారులు, ఆయిల్‌ఫెడ్, గోద్రేజ్ కంపెనీ అధికారులు పాల్గొన్నారు.

## అమిత్‌షా సమక్షంలో
# బిజెపిలోకి ఇద్దరు సర్పంచ్‌లు సహా మాజీ జెడ్పీటీసి

గూడూరు, అక్టోబర్ 27, ప్రభాతవార్త
మండలంలోని బిఆర్ఎస్‌తో పాటు వివిధ పార్టీలకు చెందిన నాయకులు పలువురు శుక్రవారం బిజెపిలో చేరారు. ఈమేరకు ఆరోజు సూర్యాపేటలో జరిగిన బిజెపి జనగర్జన సభలో గిరిజనమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జాటోతు హుసేన్‌నాయక్ ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి అమిత్‌షా సమక్షంలో వారు పార్టీలో చేరారు. సదరు వివరాలను స్థానిక బిజెపి నాయకులు వెల్లడించారు. మండలంలోని దామరవంచ గ్రామానికి చెందిన మాజీ జెడ్పీటీసి సభ్యుడు నాయిని ధర్మారెడ్డి, ఆ గ్రామ సర్పంచ్ కొమ్మాలు, అప్పరాజుపల్లి సర్పంచ్ విజయశ్రీ, నాయకపల్లి సర్పంచ్ కుమారుడు ధర్మేష్‌రెడ్డి, మదనాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ



నాయకుడు లింగాల సుధీర్‌రెడ్డిలతో పాటు పలువురు బిజెపి పార్టీలో చేరగా వారిని పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు మోతీలాల్, మెరెడ్డి సురేందర్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల ప్రారంభానికి సిద్ధంగా ఉండాలి



గూడూరు, అక్టోబర్ 27, ప్రభాతవార్త
మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభానికి నిర్వాహకులు సిద్ధంగా ఉండాలని గూడూరు తహసిల్దార్ అశోక్‌కుమార్ కోరారు. మండలంలో ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఐకెపి, పిఎసిఎస్, జిసిసి ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిర్వహిస్తున్న క్రమంలో ఈసారి కూడా ప్రభుత్వ ఆదేశాల మేరకు ధాన్యం అందుబాటులోకి రాగానే వాటిని ప్రారంభించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన కోరారు. ఈమేరకు శుక్రవారం తన ఛాంబర్‌లో ఐకెపి, పిఎసిఎస్ అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. మండలంలో గతంలో కొనసాగిన సంఖ్యలోనే ఈ సారి కూడా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి నిర్వహించనున్నట్లు పిఎసిఎస్, ఐకెపి అధికారులు వివరించారు. కాగా అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికలకోడ్ అమలులో ఉన్నందున కొనుగోలు కేంద్రాల ప్రారంభం, నిర్వహణ జాగ్రత్తగా చేసుకోవాలని సూచించారు. ఎప్పటి లాగానే ప్రతి రైతు నుండి ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఐకెపి ఎపిఎం రవీందర్, సిసి రమేష్, సొసైటి సిఇఒ రాజేష్, ఎఇఒలు పాల్గొన్నారు.

# సి విజిల్ యాప్ ఉపయోగంపై అవగాహన




కేసముద్రం, అక్టోబర్ 27, ప్రభాతవార్త
స్వీప్ కార్యక్రమంలో భాగంగా కేసముద్రం ఉన్నతపాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో ఓటర్ హెల్ప్‌లైన్, సి విజిల్ యాప్ ఉపయోగించే విధానాల గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు నేర్చుకున్న ఈ అంశాలపై వారి తల్లి దండ్రులకు కూడా వారు అవగాహన కలిగించాలని కోరారు. ఈ పనిని భారత పౌరులుగా బాధ్యతగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం బి.రాజు, ఉపాధ్యాయులు శ్రీనివాస్, నర్సింహారెడ్డి, కృష్ణవేణి, శ్రీవిద్య, మధు, యాదగిరిజ సదయ్య, సురేష్, చందర్, మదన్‌మోహన్, భద్రాసింగ్, లక్ష్మి కుమారి, సత్యనారాయణ, జుబేరలీ పాల్గొన్నారు.

# గూడూరులో కాంగ్రెస్ సంబురాలు

గూడూరు, అక్టోబర్ 27, ప్రభాతవార్త
కాంగ్రెస్‌పార్టీ మహబూబాబాద్ నియోజకవర్గ అభ్యర్థిగా డాక్టర్ మురళీనాయక్ పేరును అధిష్టానం ప్రకటించిన నేపథ్యంలో ఆ పార్టీ నాయకులు గూడూరులో శుక్రవారం రాత్రి సంబురాలు జరుపుకున్నారు. అసెంబ్లీ అభ్యర్థుల రెండవ జాబితాను పార్టీ ప్రకటించిన వెంటనే రోడ్డు మీదికి చేరిన కాంగ్రెస్ శ్రేణులు



బస్టాండ్ సెంటర్‌లో బాణాసంచా పేల్చి సంబురాలు జరుపుకున్నారు. మురళీనాయక్‌కు టికెట్ కేటాయింపు పట్ల హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చిట్టె వెంకటేశ్వర్లు, యూత్ అధ్యక్షుడు బొల్లికొండ మధు, వీరస్వామి, శివకృష్ణలతో పాటు ఆ పార్టీ నాయకులు పలువురు పాల్గొన్నారు.




## జాతీయ రహదారిపై కారుబోల్తా
### పలువురికి తప్పిన ముప్పు



గూడూరు, అక్టోబర్ 27, ప్రభాతవార్త
ముందు వెళుతున్న ద్విచక్రవాహనాన్ని తప్పించబోయే ప్రయత్నంలో ఓ కారు రోడ్డు పక్కన కల్వర్టు గోడను ఢీకొట్టి బోల్తా కొట్టిన సంఘటన మండలంలోని బ్రాహ్మణపల్లి వద్ద జాతీయ రహదారిపై శుక్రవారం జరిగింది. గ్రామస్తులు తెలిపిన ప్రకారం నర్సంపేట వైపు నుండి మహబూబాద్ వెళుతున్న ఓ కారు బ్రాహ్మణపల్లి శివారులో ఏపూరు క్రాస్‌రోడ్డు వద్ద ముందు వెళుతున్న ద్విచక్రవాహనం ఒక్కసారిగా అడ్డురావడంతో దానిని తప్పించబోయే క్రమంలో రోడ్డు పక్కనే ఉన్న కల్వర్టు గోడకు ఢీకొట్టి పక్కకు పల్టీ కొట్టిందని తెలిపారు. అదే సమయంలో పాఠశాలకు వెళ్లేందుకు కల్వర్టు గోడపై కూర్చున్న బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన ఓ మహిళతో పాటు ఆమె ఇద్దరు పిల్లలు ఈ ప్రమాదం నుండి తృటిలో తప్పించుకొని స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఈ సంఘటనలో కారులో ఉన్న ఇద్దరు వ్యక్తులు కూడా స్వల్పంగా గాయపడినట్లు స్థానికులు తెలిపారు. స్వల్పగాయాలైన మహిళను ఇద్దరు పిల్లలను ఆసుపత్రికి తరలించినట్లు వారు తెలిపారు.

## బిజెపి పార్టీలో చేరిన బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు



పరకాల, అక్టోబర్ 27, ప్రభాతవార్త
పరకాల నియోజకవర్గం పరకాల పట్టణంలో శుక్రవారం బిఆర్ఎస్ యూత్ నాయకులు గోవిందు రఘుపతి, గోవిందు అజయ్, కొయ్యడ ప్రతాప్ కాంగ్రెస్ పార్టీ 18వ వార్డు బూత్ కన్వీనర్ ఒంటేరు శ్యామ్‌లతో పాటు 20మంది బిఆర్ఎస్, కాంగ్రెస్, కార్యకర్తలు పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పరకాల నియోజకవర్గంలో బిజెపి పార్టీ గెలుపే లక్ష్యంగా చేరికలు జరుగుతున్నాయని పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరకాల పట్టణంలో దళితులను మోసం చేసిన ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని రాభోయే ఎన్నికల్లో ఓడించేందుకు ప్రతి ఒక్క దళిత సోదరుడు కంకణం కట్టుకొని ఉన్నారని, దానిలో భాగంగా పరకాలలో బిజెపి పార్టీలో చేరారని అన్నారు. బిజెపి పార్టీ అభివృద్దిని చూసి తట్టుకోలేక ధర్మారెడ్డి అవాకులు చవాకులు పేలుతున్నారని, రాభోయే ఎన్నికల్లో చల్లా దర్మారెడ్డికి ప్రజలు గుణపాఠంచెబుతారని హెచ్చరించారు.

# ప్రజా సంక్షేమం కోసమే పని చేస్తున్న బిఆర్ఎస్‌కు పట్టం కట్టండి

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

**మొదటి పేజీ తరువాయి :** తెలంగాణ అభివృద్దే ద్యేయంగా అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తూ దేశంలోనే నెంబర్ వన్‌గా తెలంగాణను తీర్చిదిద్దామని, ముచ్చటగా మూడో సారి బిఆర్ఎస్ పార్టీని ఆశీర్వదించాలని కల్లెబొల్లి మాటలు చెప్పే కాంగ్రెస్ బిజెపి పార్టీలను ఈ ఎన్నికల్లో తరిమికొట్టాలని ఓటు వేసే ముందు ఆగమాగం కావద్దని ప్రజలు ఆలోచించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి బిఆర్ఎస్ అధినేత కే.చంద్రశేఖరావు ప్రజలకు పిలుపు నిచ్చారు. శుక్రవారం హన్మకొండనగరంలోని బట్టుపల్లి శివారు ప్రాంతంలో వర్ధన్నపేట నియోజక వర్ధ స్థానిక ఎమ్మెల్యే బిఆర్ఎస్ అభ్యర్థి ఆరూరి రమేష్ అధ్యక్షతన నిర్వహించిన ప్రజా ఆశీర్వద సభలో బిఆర్ఎస్ అధినేత సీఎం కేసిఆర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 60 యేండ్లుగా సమైఖ్యాంధ్య పాలనలో తెలంగాణ ప్రాంతం ఏవిధంగా ఉండేది ఇప్పుడు తెలంగాణ సాధించాక ఏవిధంగా ఉందో ప్రజలు ఆలోచించా లని నాడు తెలంగాణ ప్రజల ఆకాంక్ష ప్రత్యేక రాష్ట్రం కోసం తాను చావు అంచు వరకు వెళ్లి కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను 2014 నుండి




నేటి వరకు రెండు పర్యాయాలుగా ప్రజల ఆశీర్వాదంతో బిఆర్ఎస్ పార్టీని ఆదరించారని ప్రజలు కోరుకునే పథకాలే కాకుండా దేశంలో ఏ రాష్ట్రంలో లేని వినూత్నమైన పథకాలకు శ్రీకారం చుట్టామని నేడు తెలంగాణలో సాగునీరు. త్రాగునీరు. 24గంటల ఉచిత కరెంటు, పెట్టుబడి సహాయం క్రింద రైతుబందు, రైతుబీమా, దళితబందు, బీసీ బందు పథకాలను ప్రవేశపెట్టడమే కాకుండా అన్ని వర్గాల ప్రజల సంక్షేమం నిరంతరం శ్రమిస్తు న్నామని భూమిపై రైతులకు హక్కులు కల్పించ డానికి దరణి పోర్టల్‌ను ప్రవేశపెడితే నేడు కాంగ్రెస్ వాళ్ల దరణిని రద్దు చేస్తామని చెబుతు న్నారని 24గంటల కరెంటు అవసరమా 3గంటలు చాలని రైతులను మోసం చేస్తున్నారని అలాంటి పార్టీలు కావాలా రైతు సంక్షేమమే ద్యేయంగా పనిచేస్తున్న బిఆర్ఎస్ కావాలా? ఓటు వేసే ముందు ఆగమాగం కావద్దని, ఆలోచించాలని ప్రజలకు సీఎం కేసిఆర్ పిలుపునిచ్చారు. తెలంగాణలో అమలువుతున్న పథకాలు, కాంగ్రెస్ బిజెపి పరిపాలించే రాష్ట్రాల్లో అమలవుతున్నాయా అని సీఎం కేసిఆర్ ప్రతిపక్ష పార్టీలపై మండిపడ్డారు. తెలంగాణ సాధన ముందు 60 ఏండ్లుగా పరిపాలించిన కాంగ్రెస్ ఒక్కసారి అవకాశం ఇవ్వండని చెప్పడం సిగ్గుచేటని 60 ఏండ్లుగా చేయని అభివృద్ధి ఇప్పుడు చేస్తారా సీఎం కేసిఆర్ కాంగ్రెస్ పార్టీపై మండిపడ్డారు. ఓరుగల్లు ఉమ్మడి జిల్లా అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని ఔటర్ రింగ్ రోడ్డు వస్తే ల్యాండ్ పూలింగ్ పేరుతో రైతుల భూములు పోతాయనే దుష్ప్రచారాన్ని కాంగ్రెస్ పార్టీ చేస్తుందని, ల్యాండ్ పూలింగ్ లేదు ఏమి లేదని రైతులు ప్రతిపక్షాలు చేస్తున్న కల్లెబొల్లిమాటలు నమ్మవద్దని సీఎం కేసిఆర్ అన్నారు. వర్ధన్నపేట నియోజక ్వర్గ పరిధిలోని సుమారు 40 విలీన గ్రామాల రైతులకు సాదాబైనామా అవకాశం కల్పించాలని సభలో వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ కోరగా అధికారంలోకి వచ్చాక ఓరుగల్లు నగర శివారు ప్రాంతంలోని 40 విలీన గ్రామాలకు భూ తగాదాలు లేకుండా సాదాబైనామా అవకాశాన్ని కల్పిస్తామని ఈ సందర్భంగా రైతులకు హామి ఇచ్చారు. వర్ధన్నపేట శాసన సభ్యులు ఆరూరి రమేష్ మొదటి సారి 80వేల మెజారిటితో గెలి పించారని రెండవ సారి 90వేలతో గెలిపించారని వర్ధన్నపేట నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే మూడో సారి లక్ష మెజారి టితో గెలి పించాలని నియోజకవర్గ ప్రజలకు సీఎం కేసిఆర్ పిలుపునిచ్చారు. తెలంగాణలో ఓ వైపు అభివృద్ధి మరోవైపు ప్రజా సంక్షేమం ద్యేయంగా పనిచేస్తు న్నామని నిత్యం ప్రజల్లో ఉండే మంచి నేతలను ఎన్నుకోవాలని వర్ధన్నపేట నియోజ కవర్గం అభివృద్ధిలో మంత్రి ఎర్రబెల్లి దయా కర్‌రావు, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి సహకారం కూడా ఉంటుందని వారిద్దరు వర్ధన్నపేటకు చెందిన వారే కావడం వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజల అదృష్టమని సీఎం కేసిఆర్ అన్నారు. రైతు బందు






పథకం 16 వేలకు పెంచామని, వెయ్యి రూపాయలు ఉన్న పెన్షన్ రెండు నుండి మూడు వేలు చేశామని దశల వారిగా దానిని ఐదు వేలు పెంచుతామని, షాదీముబారక్, కళ్యానలక్ష్మి 50వేలు ఉండగా దానిని లక్ష రూపాయలు చేశామని, మహిళలకు 400 గ్యాస్ సిలెండర్ అందజేస్తామని, మహిళలకు మూడు వేల రూపాయలు నెల నెల ఇస్తామని తెలంగాణ ప్రజలందరికి భీమా సౌకర్యం కల్పిస్తామని రైతులు ఆలోచించాలని ఒకప్పుడు కాంగ్రెస్ పరిపాలనలో ఎస్సారెస్పి కెనాల్‌లో చెట్లు మొలిచేవని కాని తెలంగాణ సాధించుకున్నాక ఎస్సారెస్పి కెనాల్ ద్వారా చెరువులకు నీరు పంపించి సాగు నీరంది స్తున్నామని రైతులు రెండు పంటలు పండిం చుకునే అవకాశాన్ని కల్పించామని గత పాలకుల హయాంలో ఎరువుల కోసం లైన్లు కట్టేవారని, కల్తీ మందుల ద్వారా పంటల దిగు బడి తగ్గేదని రైతుల పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పిస్తూ ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేస్తున్నది వాస్తవం కాదా అని కేసిఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీ రాజ్‌శాఖా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, గిరిజన శిశు సంక్షేమ శాఖామంత్రి సత్యవతిరాథోడ్, ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్, వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, ఎమ్మెల్సీలు కడియం శ్రీహరి, బండ ప్రకాష్, బస్వరాజు సారయ్య, నగర మేయర్ గుండు సుధారాణి, కార్పొరేషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వరావు, బొల్లం సంపత్‌కుమార్, డీసీసీబీ చైర్మన్ మర్నేని రవీందర్‌రావు, స్థానిక ప్రజాప్రతినిధులు, జడ్పిటిసిలు, ఎంపిటిసిలు భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రక్రియపై రాజకీయ పక్షాలకు అవగాహన అవసరం

## మొదటి పేజీ తరువాయి

పార్టీలకు అవగాహన ఉండాలని, నామినేషన్ ప్రక్రియ గురించి ఏమైనా అనుమానాలు ఉంటే హెల్ప్ డెస్క్ ద్వారా నివృత్తి చేసుకోవాలన్నారు. సువిధ పోర్టల్ ద్వారా నామినేషన్‌లను దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. పేర్కొన్న అన్ని అంశాలను సమగ్రంగా పూర్తి చేయవలసిన ఉంటుందని, సూచించిన అన్ని కాలమ్స్‌ను పూరించాలని, ఖాళీగా వదిలి వేస్తే నామినేషన్ తిరస్కరణకు గురయ్యే అవకాశం ఉంటుందని, దరఖాస్తు అనంతరం ఒక సెట్ జిరాక్స్ తీసుకుని అందుబాటులో ఉంచుకుని నామి నేషన్ సమర్పణ సమ యంలో అందజే యాలన్నారు. ప్రజలకు అభ్యర్థుల గురించి కనీస అవ గాహన కోసం ఎంసిఎంసి నిబంధ నలకు లోబడి పోటీ చేయు అభ్యర్థులు 3 పర్యాయాలు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా యాడ్‌ల రూపం లో ప్రచారం చేయాల్సి ఉంటుందని, అభ్య ర్థులు ప్రచారం కోసం నిర్వహించే ఆర్థిక పరమైన ప్రతి అంశాన్ని లెక్కించడం జరుగు తుందన్నారు. ఎన్నికల సంఘం సూచించిన విధంగా ప్రతి అభ్యర్థి ఎన్నికల ఖర్చు రూ.40 లక్షలకు మించరాదని, ఫారం 8లో సూచించిన విధంగా పోలింగ్



ఏజెంట్లకు బ్యాడ్జీలు, గుర్తింపు కార్డులు అందజేయడం జరుగు తుందన్నారు. నామినేషన్ దరఖాస్తులో ఎలాంటి తప్పులు దొర్లకుండా ఉండడానికి ఎన్నికల సంఘం ఆగస్టు 2023లో ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచిన నామినేషన్ టెంప్లేట్‌ను డౌన్‌లోడ్ చేసుకుని పూరించడం ద్వారా తప్పులు దొర్లకుండా నివారించవచ్చున్నారు. ఈ ప్రక్రియ అభ్యర్థులకు ఉపయుక్తం అని, నామినేషన్ సమర్పించే క్రమంలో అభ్యర్థితో పాటు 4గురికి మాత్రమే అనుమతి ఉంటుందని, ఒక్కో అభ్యర్థి 2 నియోజకవర్గాల్లో మాత్రమే పోటీ చేసే అవకాశం ఉంటుందని, ఇందుకోసం 4సెట్‌ల నామినేషన్ పత్రాలు మాత్రమే సమర్పించడానికి వీలు ఉంటుందన్నారు. సువిధ, సీ విజిల్‌ఆఫ్, పోస్టల్ బ్యాలెట్ వినియోగం, 12 డి, పిడబ్ల్యుడి ఓట్ల గురించి రాజకీయ పక్షాలు ప్రజలలో చైతన్యం కలిగించాలని ఆర్ఓ కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్, తహసీల్దార్ ఇక్బాల్, మాస్టర్ ట్రైనర్ సందీప్ కుమార్‌తో పాటు రాజకీయ పార్టీల ప్రతినిధులు సయ్యద్ ఫైజుల్లా (ఎంఐఎం), శ్యామ్, అడెపు వెంకటేష్ (బిజెపి), మనోహార్ (బిఆర్ఎస్) తదితరులు పాల్గొన్నారు.

### కొడకండ్ల మండలంలో పోలింగ్‌కేంద్రాలు

# తనిఖీచేసిన జిల్లా కలెక్టర్

## మొదటి పేజీ తరువాయి



కేంద్రాలను శుక్రవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య తనిఖీ చేశారు. ఈసందర్భంగా జడ్పీ హైస్కూల్‌లో ఉన్న పోలింగ్ కేంద్రం నెంబర్ 121, 122, 123, 124, మొండ్రాయి గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూల్ పోలింగ్ కేంద్రం నెంబర్ 174, 175, 176కేంద్రాలను తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రాలలలో మౌళిక వసతులు తాగునీరు, విద్యుత్, టాయిలెట్స్, ర్యాంపు కావాల్సిన ఫర్నీచర్ తదితర సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. అనంతరం మొండ్రాయి గ్రామంలో జిల్లా సరిహద్దులో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును తనిఖీచేసి సీసీటీవీలను, రికార్డులను పరిశీలించారు. ఎన్నికల నిబంధనల ప్రకారం పకడ్బందీగా వాహనాల తనిఖీ నిర్వహించాలని పూర్తి వివరాలు నమోదు చేయాలని నిరంతరం సిబ్బంది అందుబాటులో ఉంటూ విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి రిటర్నింగ్ అధికారి రోహిత్‌సింగ్, తహసీల్దార్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# వరిధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన అదనపు కలెక్టర్

జనగామ టౌన్, అక్టోబరు 27 ప్రభాతవార్త :



జనగామ మండలం శామీర్‌పేట గ్రామంలో వానాకాలం 2023-24 సంవత్సరానికి సంబంధించిన ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం అదనపు కలెక్టర్ సుహాసిని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆదేశాల మేరకు శుక్రవారం నుంచి జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందని, కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సంబంధిత శాఖల సిబ్బంది అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వరి ధాన్యాన్ని తేమశాతం 17శాతం ఉండే విధంగా రైతులు చూసుకోవాలన్నారు. కార్యక్రంలో డీఆర్‌డీవో మొగులప్ప, డీపీఎం రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కాటారంలో పోలీసుల ప్లాగ్‌మార్చ్

కాటారం, అక్టోబర్27, ప్రభాతవార్త



రాష్ట్రంలో త్వరలో జరగ నున్న అసెంబ్లీ ఎన్నికల నేప ద్యంలో జయశంకర్ భూపాల పల్లి జిల్లా కాటారం పోలీసులు శుక్రవారం సాయ ంత్రం ప్లాగ్ మార్చ్ నిర్వ హించారు. పట్టణంలోని ప్రధాన వీధుల్లో సాయుధ బలగాలు, సివిల్ పోలీసుల ఆద్వర్యంలో ప్లాగ్ మార్చ్, కవాతు చేపట్టారు. అసెంబ్లీ ఎన్నికలను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా పకడ్బందీగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామని, ఎటువంటి శాంతిభద్రతల సమస్యలు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. పాత నేరస్తులను ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా బైండోవర్ చేస్తున్నామని అన్నారు. ఓటర్లు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాటారం, మహాదేవ్‌పూర్, కొయ్యూర్, మహాదేవ్‌పూర్, కాళేశ్వరం, పలిమె, మహాముత్తారం మండలాలకు చెందిన ఎస్ఐలు పాల్గొన్నారు.